# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 30, నవంబర్ 2024 | 16 పేజీలు


## సిఎం పర్యటనకు పకడ్బందీగా చర్యలు

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్
- సిఎం పర్యటన ముందస్తు చర్యలను పరిశీలించిన సిపి



2లో...

పెద్దపల్లి క్రైం, ప్రభాతవార్త: డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. గ్రూప్4తో పాటు వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన 9వేల మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను సిఎం రేవంత్ రెడ్డి పెద్దపల్లి పర్యటనలో అందజేయనున్నారు.

## మల్లంపల్లికి మండలంగా మహార్ధశ

వావిలాల చేసుకున్న పాపమేంటి..?







వివరాలు 2లో..

మండలంగా ప్రకటించాలని వావిలాల ప్రజల డిమాండ్

హుజురాబాద్, ప్రభాతవార్త: నాటి తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో ప్రజాస్వామ్యంలో పరిపాలన సౌలభ్యం కొరకు మాండలిక వ్యవస్థను అప్పటి ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు (ఎన్టిఆర్) మండలి వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. రాను రాను తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం 2014లో ఆవిర్భవించిన తర్వాత రాష్ట్రంలో 33 జిల్లాలతో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలు, వందల సంఖ్యలో నూతనంగా ఆవిర్భవించాయి. కొత్త జిల్లాల ఏర్పాటులోనే హుజురాబాద్‌ను పివి నర్సింహారావు జిల్లాగా ఏర్పాటు చేసి పేరు పెట్టాలని, ఈ ప్రాంత సబ్బండ వర్గాల ప్రజలు ఎన్నో ఉద్యమాలు చేపట్టిన రాజకీయ నాయకుల అంతర్గత పోరులో పివి జిల్లా ఆనాడు రాకుండా పోయింది.

## డిసెంబర్ 1 నుంచి ప్రజాపాలన విజయోత్సవాలు

కలెక్టర్ పమేలా సత్పతి





2లో..

కరీంనగర్,ప్రభాతవార్త: డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు జిల్లాలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. విజయోత్సవాల నిర్వహణపై జిల్లా అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయోత్సవాల సందర్భంగా జిల్లాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నామని తెలిపారు. విద్యాశాఖ తరఫున విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వైద్య శాఖ తరఫున హెల్త్ క్యాంపులు నిర్వహించనున్నామని తెలిపారు. జిల్లాలో నర్సింగ్ కళాశాల, ట్రాన్స్ జెండర్ క్లినిక్, కళాభారతి ప్రారంభోత్సవాలు చేస్తామని అన్నారు. డిసెంబర్ 9 వరకు అన్ని శాఖల అధికారులు తమ శాఖ పరిధిలో షెడ్యూలు ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

## విద్యాశాఖలో ప్రతి పనికి పైరవీ

బదిలీ అయిన రిలీవ్ కాని విద్యాధికారి

ఇక్కడే పోస్టింగ్ కోసం పైరవీలు చేస్తున్న అధికారి



2లో..

సిరిసిల్ల ప్రభాతవార్త: రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖలో పైరవీలు పైలు ముందుకు కదులుతుంది. ఇలాంటి పనులు చేయడానికి పైరవీల కోసం ప్రత్యేక వ్యక్తులు ఉన్నట్టు సమాచారం. నిస్వార్థంగా సేవ చేసే వారు, వివాదారహితులైన ఉపాధ్యాయులు కూడా ప్రతి ఫైల్ కు విద్యా శాఖలో ప్రతి పనికో రేటు ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్టు జిల్లా మొత్తం ఉపాధ్యాయ లోకం అనుకుంటున్నారు కానీ బయటపడడం లేదు అని సమాచారం.

## 108 సేవలకు నోచుకోని కొనరావుపేట ప్రజలు

ఏళ్ల తరబడి ఇబ్బందులు




2లో...

కొనరావుపేట, ప్రభాతవార్త: మరో సంజీవనిగా పేరుగాంచిన 108 అంబులెన్స్ సేవలకు కొనరావుపేట మండల ప్రజలు పూర్తి నోచుకోవడం లేదు. మారుమూల ప్రాంతం కావడంతో భౌగోళికంగా విస్తీర్ణంలో పెద్ద మండలం అయినప్పటికీ 108 అంబులెన్స్‌ను ప్రభుత్వం కేటాయించకపోవడంతో ప్రజలు ఆపద సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

# విద్యాశాఖలో ప్రతి పనికి పైరవీ

మొదటి పేజి తురువాయి..

డబ్బులు ఇస్తేనే దస్త్రం ముందుకు కదులుతుంది. అయినా కూడా ధైర్యం చేసి బయట చెప్పడం లేదు. దగ్గరి వారి వద్ద ఆవేదన చెందుతున్నారు కానీ డిఈఓ పైన ఏలాంటి ఫిర్యాదు చేయడం లేదు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో బయటకు రానివి అనేకం ఉన్నాయి. రిటైర్మెంట్ ఉద్యోగులకు వచ్చే బెనిఫిట్స్ కోసం డీఈఓ ఆఫీస్ చుట్టూ ప్రదర్శనలు చేయాల్సిందే. పదవి విరమణ ప్రొసిడింగ్ కోసం అమ్యామ్యాలు ఇస్తేనే పని. అడుగుతే రిటైర్మెంట్ ఉద్యోగులు భయపడుతూ ఉన్నారు. ఇచ్చింది నిజం తీసుకుంది నిజం. దగ్గర వారితో చెప్పుకుంటూ ఆవేదన చెందుతున్నారు. ఇన్ని సంవత్సరాలుగా పిల్లలకు సేవ చేసి మాకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం ఇలా మేము అవస్థలు పడుతున్నామని అంటున్నారు. ఉపాధ్యాయులకు టెక్నికల్ గా ఉన్న సమస్యల కోసం ఫైల్ ను హైదరాబాదుకు పంపించడానికి కూడా ఇబ్బందులు గురి చేస్తున్నారంటూ అనుకుంటున్నారు. ఇటీవల సస్పెన్షన్ అయిన ఉపాధ్యాయులకు రీపోస్టింగ్ కోసం కూడా చేతులు తడిపితేనే పోస్టింగ్ ఇస్తున్నట్లు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. ఓపెన్ పదవ తరగతి, ఇంటర్ స్కూల్లో పరీక్షలు నిర్వహించే ప్రతి సెంటర్ నుండి విద్యాశాఖ అధికారికి లక్షల రూపాయలు టార్గెట్ పెట్టి వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఒక ఉపాధ్యాయుడు ఒక సెంటర్ నుండి అధికారికి సహకరించలేదని సమాచారం. జిల్లా అధికారికి ప్రతినెల తనిఖీల పేరిట ఒక ఉపాధ్యాయుడికి ప్రతి నెల మేమోలను జారీ చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. ఎందుకంటే ఆ అక్రమంగా వసూలు చేసినవి జబర్దస్తీ గా అడగలేరు. కాబట్టి ఇలా రివేంజ్ తీసుకుంటున్నాడు అని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇటీవల విద్యా ప్రమాణాలు పెంపు కోసం జిల్లా కలెక్టర్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. తర్వాత ఈ అధికారి మెమోల జారీ పేరుతో భయభ్రాంతులకు చేస్తున్నట్టు వినికిడి. ఇక్కడ అన్ని రకాలుగా అన్ని అందుతున్నాయి అందుకే బదిలీపై వెళ్లడానికి సుముఖంగా లేని అధికారి. విద్యాధికారికి కంచుకోటలా కొన్ని సంఘాల నాయకులు ఉండి కాపాడుతున్నారని సమాచారం. జిల్లా విద్యాధికారి బదిలీ అయిన పైరవీలతో ఇక్కడే పోస్టింగ్ పర్మినెంట్ చేసుకోవడానికి నానా అవస్థలు పడుతున్నట్టు సమాచారం. జగిత్యాల జిల్లా నుంచి బదిలీపై అయిన విద్యాశాఖ అధికారి గురువారం రోజు సిరిసిల్లకు బాధ్యతలు తీసుకోవడానికి వచ్చిన ఇంకా సిరిసిల్ల విద్యాధికారి రిలీవ్ కావడం లేదు. రిలీవ్ కాకపోవడానికి గల మతలభేమిటో ఇంకా జిల్లా విద్యాశాఖ అధికారికే తెలియాలి. బదిలీ పై వెళుతున్న డీఈఓ వివరరాజన్న సిరిసిల్ల జిల్లా ప్రస్తుత విధులు నిర్వహిస్తున్న డిఇఓ బదిలీ పై వెళ్తున్న రమేష్ కుమార్ ను ఇక్కడి బాధ్యతల నుండి రిలీవ్ అయ్యారా అని ఫోన్లో వివరణ అడగగా, జగిత్యాల జిల్లా నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లాకు కొత్తగా డీఈవోగా జగన్మోహన్ రెడ్డి ఇక్కడ బాధ్యతలు తీసుకోవడానికి వచ్చారు. గురువారం రోజు ఆఫీసుకు వచ్చి మళ్ళీ వస్తాను అని వెళ్ళాడు. ఈరోజు వరకు ఇంకా రాలేదు, ఆ సార్ వస్తే వెంటనే రిలీవ్ అవుతానని ప్రస్తుత డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు.




## 108 సేవలకు నోచుకోని కొనరావుపేట ప్రజలు

మొదటి పేజి తురువాయి..

ప్రభుత్వాలు, పాలకులు మారిన మండలానికి 108 అంబులెన్స్ కేటాయించకపోవడంతో మండలంలోని 28 గ్రామాల ప్రజలు ఏళ్ల తరబడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొనరావుపేట మండలం రెండు భాగాలుగా విభజించినట్లు ఉంటుంది. మూలవాగు కొనరావుపేట మండలంలోని కొన్ని గ్రామాలను విడదీస్తూ వెళ్తుండగా, మూలవాగు ఇటువైపు కొన్ని గ్రామాలు, అటు వైపు కొన్ని గ్రామాలు ఉంటాయి. మూలవాగు అవతల వైపు వట్టిమల్ల, బావుసాయిపేట, గిరిజన తండాలు, మామిడిపల్లి గ్రామాలు ఉండగా, ఇవతల వైపు మరిమడ్ల, నిమ్మపల్లి, గిరిజన తండాలు, కొనరావుపేట, కొండాపూర్, వెంకట్రావ్‌పేట, నిజామాబాద్, మల్కపేట, ధర్మారం, మర్తన్నేట, కొలనూర్, నాగారం, పల్లిమక్త, సుద్దాల, కనగర్తి, మంగళపల్లి, ఎగ్లాస్పూర్, శివంగాళపల్లి గ్రామాలున్నాయి. ఏదైనా ఆపద సమయంలో, ప్రమాదం చోటు చేసుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం నుంచి అంబులెన్స్ వచ్చే వరకు క్షతగాత్రులు, ఆపదలో ఉన్న వారు దిక్కుతోచని పరిస్థితిలో వేచి చూడాల్సిందే. మూలవాగు అటువైపు ఉన్న గ్రామాలకు వేములవాడ నుంచి అంబులెన్స్ వచ్చే వరకు ప్రాణాలతో ఉంటే బతికినట్లు, లేకపోతే అంతే సంగతులు అన్న పరిస్థితులు ఇక్కడ నెలకొన్నాయి. ఇలా ప్రతి సారి మండల ప్రజలకు దూరం నుంచి అంబులెన్స్ వచ్చే వరకు వేచి చూడాల్సిన పరిస్థితి దాపురించింది. పలు మార్లు దీనిపై పాలకులు, అధికారుల దృష్టికి ప్రజలు తీసుకు వెళ్లిన పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అయితే అంబులెన్స్ లేని కారణంగా ఏదైనా ఆపద సమయంలో ఆసుపత్రికి వెళ్లాలంటే స్థానికంగా ఉన్న ఆటో, ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి జిల్లా ఆసుపత్రికి చేరుకోవాల్సి వస్తుంది. మరిమడ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని నిజామాబాద్ జిల్లా సరిహద్దు గ్రామం అహ్మదాహుస్సేన్‌పల్లిలో ఎవరికైనా ఆపద సంభవిస్తే సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తీసుకు రావాలంటే దాదాపు 45 కిలోమీటర్ల దూరం ఉంటుంది. సిరిసిల్ల నుంచి లేక వేములవాడ నుంచి 108 అంబులెన్స్ అక్కడికి వెళ్లి, ఆపదలో ఉన్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించే వరకు బతికి ఉండే పరిస్థితి ఉంటుందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలా పలు మార్లు ఆపద సమయంలో పలువురు ఇబ్బందులు పడ్డ సంఘటనలు కొక్కొల్లలుగా ఉన్నాయి. మండల కేంద్రం నుంచి మరిమడ్లకు వెళ్లాలంటేనే దాదాపు 20కిలోమీటర్ల మేర దూరం ఉంటుంది. కొద్ది రోజుల క్రితం ఓ కార్పొరేట్ ఆసుపత్రి కొనరావుపేట, మరిమడ్ల గ్రామాలకు అంబులెన్స్ ఉచితంగా అందజేసినప్పటికీ, వాటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అవికాస్తా షెడ్లకే పరిమితమయ్యాయి. కొనరావుపేట మండల ప్రజలు ఆపదలో సమయంలో ఉన్నప్పుడు ఆసుపత్రికి సకాలంలో చేరేలా 108 సేవలను శాశ్వతంగా అందించేందుకు అంబులెన్స్ కేటాయించాలని, దీన్ని మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంచాలని, దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మల్లంపల్లికి మండలంగా మహర్దశ

మొదటి పేజి తురువాయి..

రాష్ట్రంలో ఎక్కడ చూసిన ఒక మండలానికి, మరోక మండలానికి 3కిలో మీటర్ల నుండి 10 కిలో మీటర్ల దూరంలో కొత్త మండలాలు ఏర్పాడ్డాయి. అందులో భాగంగానే సంవత్సరం క్రితం ఎన్నికలకు ముందు మొలుగు జిల్లా కేంద్రానికి 13కిలోమీటర్ల దూరంలో ఉన్న, మల్లంపల్లి మేజర్ గ్రామ పంచాయితీని అక్కడి ప్రజల డిమాండ్ మేరకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి మొలుగు శాసనసభ్యురాలు రాష్ట్ర మంత్రి దాసరి అనసూర్య (సీతక్క) ఇచ్చిన మాటకు కట్టుబడి శుక్రవారం రాత్రి మల్లంపల్లి మేజర్ గ్రామపంచాయితీని మండలంగా అప్‌గ్రేడ్ చేస్తూ, ప్రభుత్వ గేజిట్‌ను విడుదల చేయడం పట్ల మల్లంపల్లి ప్రాంతంలో అక్కడి ప్రజలు కాం గ్రెస్ ప్రభుత్వానికి జేజేలు కొడుతున్నారు. మల్లంపల్లికి మంగళహారతి పట్టి, మండల కేంద్రంగా మార్చిన సీతక్కకు ఆ ప్రాంత ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. ఇక్కడ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పాత తాలూకా పరిధిలోని జమ్మికుంట మండల కేంద్రానికి 20 కిలోమీటర్లు, వావిలాల నుండి కరీంనగర్‌కు 62 కిలోమీటర్ల దూరాన ఉన్న వావిలాల మేజర్ గ్రామ పంచాయితీని మండల కేం ద్రంగా మారుస్తామని, 2004 నుండి నేటి వరకు నాయకులు ఆ ప్రాంత ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారు. ఇటీవల గెలిచిన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వావిలాలతో పాటు వీణవంక మండలం చల్లూర్, కమలాపూర్ మండలం శనిగరం మేజర్ గ్రామపంచాయితీలను మండలాలుగా మారుస్తానని హామీ ఇచ్చారు. బిఆర్‌ఎస్ పార్టీకి రాష్ట్రంలో అధికారం లేకుండా పోవడంతో, ఆ హామీ మరుగున పడింది. ఇక్కడ వావిలాల ప్రాంత ప్రజలకు ఎన్నికల సమయంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు అందరు అన్ని అర్హతలు ఉన్న, వావిలాల మేజర్ గ్రామపంచాయితీ ఖాదీ పరిశ్రమలో (వావిలాల ఖాదీ) పరిశ్రమలో దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నేటికి గుర్తిండిపోయిన వావిలాల మేజర్ గ్రామపంచాయితీని కాం గ్రెస్ పార్టీ రాష్ట్ర నేతలు, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు, వావిలాల ప్రాంత చుట్టుపక్కల 14 గ్రామాల ప్రజలపై ప్రేమతో మండలంగా ఏర్పాటు చేస్తే, ఆ ప్రాంతాల ప్రజలు అధికార కాం గ్రెస్ పార్టీ అడుగుజాడల్లో నడిచి రావడానికి సిద్ధమంటున్నారు. అలాంటప్పుడు (గొర్రె పిల్ల లావైతే గొర్ల కాపరికే లాభం అన్నట్లు) కాంగ్రెస్ పార్టీ నాయకులు మారుమూల వావిలాల మేజర్ గ్రామపంచాయితీ నుండి, దళిత మహిళను దక్షిణ భారతదేశంలోనే రెండోవ కాటన్ మోడల్ మార్కెట్‌గా పేరు గాంచిన, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు చైర్మన్‌ను చేసిన ఘనత కాం గ్రెస్ పార్టీకి, ఈ ప్రాంత కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్‌కు దక్కింది.



జమ్మికుంటకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న వావిలాల మేజర్ గ్రామపంచాయితీని ఇప్పటికైన కాం గ్రెస్ నేతలు మహాత్ముడు కలలుకన్న ఖాదీ పరిశ్రమ మాజీ ప్రదాని పివి నర్సింహారావు ఖాదీ బోర్డు చైర్మన్‌గా, సింగాపూర్ రాజేశ్వర్‌రావు ఖాదీ బోర్డు చైర్మన్‌గా, ఒడితల శ్రీనివాసరావు ఖాదీ బోర్డు చైర్మన్‌గా అతిరథ మహారథులు వావిలాల ఖాదీ బోర్డును దేశంలో దశదిశలా పేరు ప్రఖ్యాతలు వచ్చేలా వారు చేసిన కృషి నేటికి వావిలాలకు దక్కింది. ఇన్ని చేసిన కాంగ్రెస్ నాయకులు వావిలాల, నగురం, నాగారం, పాపక్కపల్లి, తనుగుల, శంభునిపల్లి, ఎల్లంపల్లి, కుందనపల్లి, బండపల్లె, ఎంపేడు, దుబ్యాల, గోపాలపూరం, వంతడుపుల, సీతంపేట గ్రామాలను కలుపుకుని, వావిలాల కొత్తమండలంగా చేయాలని ఈ ప్రాంతంలోని ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాయి. ఈ ధర్మబద్ధమైన మండల కేం ద్రం ఏర్పాటుకు ఒడితల ప్రణవ్ ముందడుగు వేసి, ఈ ప్రాంత ప్రజల మన్నలను కాంగ్రెస్ ప్రభుత్వం పొందాలంటే వావిలాల ఖాదీ పరిశ్రమలను దృష్టిలో పెట్టుకుని, వావిలాల మేజర్ గ్రామపంచాయితీని మండల కేం ద్రంగా ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీదర్‌బాబు, ఒడితల ప్రణవ్‌లకు చేతులెత్తి మొరపెట్టుకుంటున్నారు. ఏర్పాట చేయకపోతే వావిలాల మేజర్ గ్రామపంచాయితీ చేసుకున్న పాపమేమిటో ఆ ప్రాంతాల ప్రజలకు వెల్లడించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సిఎం పర్యటనకు పకడ్బందీగా చర్యలు

మొదటి పేజి తురువాయి..

ఇందులో భాగంగా పెద్ద కల్వలలో సిఎం సభ ఏర్పాట్లకు సంబంధించి శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి సభా వేదిక ప్రాంతం, స్టేజ్ ఏర్పాటు, హెలిప్యాడ్, విఐపి, జనరల్ పార్కింగ్ స్థలాలు, ఎక్కడ ఎక్కడ బ్యారికేటింగ్ ఏర్పాట్లు, ప్రజలు సభకు వచ్చే మార్గాలను సందర్శించారు. ఈ సందర్భంగా సిపి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ పలు ప్రాంతాల నుంచి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన ముందస్తు బందోబస్తు చర్యలు చేపట్టాలని సిపి పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్ రావు, మల్లేష్ తదితరులున్నారు.



# డిసెంబర్ 1 నుంచి ప్రజాపాలన విజయోత్సవాలు


**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష:** జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్, మంచినీరు, రోడ్లు వంటి సౌకర్యాలను పూర్తి చేయాలన్నారు. వసతి గృహాలను సందర్శించాలి మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తమ పరిధిలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలను విధిగా సందర్శించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. విద్యార్థులకు ఇస్తున్న పోషకాహారాన్ని తనిఖీ చేయాలన్నారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాక్ రిజిస్టర్లు, హాజరు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించాలన్నారు. ముఖ్యంగా పరిశుభ్రమైన తాగునీటి సరఫరా పై తమకు నివేదిక ఇవ్వాలని అన్నారు. సర్వే 100 శాతం పూర్తి చేయాలి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 100 పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ కారణాల రీత్యా అక్కడక్కడా కొన్ని ఇండ్లు మిగిలిపోయినట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటి సర్వే పూర్తి చేయాలని అన్నారు. పూర్తయిన సర్వే వివరాలను డేటా ఎంట్రీ చేసుకునేందుకు మండల ప్రత్యేక అధికారులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ముద్రించిన "ప్రజారోగ్యంకుటుంబ సంక్షేమం" కరదీపికను కలెక్టర్ ఆవిష్కరించారు. సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాలపై ఈ కరదీపిక వైద్య సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కుక్కలు బా(బౌ)బోయ్..!

## - యథేచ్ఛగా గ్రామ సింహాల స్వైర విహారం

రామగిరి ప్రభాతవార్త:



మండలంలోని సెంటినరీ కాలనీ పరిసర ప్రాంతాల్లో గ్రామ సింహాలు యథేచ్ఛ గా స్వైర్యవిహారం చేస్తున్నాయి. సెంటినరీ కాలనీ, పన్నూరు, కల్వచర్ల,నాగేపల్లి ఒక ప్రాంతం అని కాకుండా ఎక్కడ చూసినా దర్శనమిస్తూ స్థానికు లను బెంబేలెత్తిస్తున్నాయి. ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్న వాటి సంతతిని చూసి ప్రజలు ఆందోళన చెందుతున్నారు.రాత్రి వేళల్లో మహిళలు, పిల్లలు బయటకు రావాలంటే భయపతున్నారు. రామగిరి మండల కేంద్రంలో ఎక్కడ చూసినా చికెన్, మటన్ సెంటర్లు,టిఫిన్,హోటళ్ల సంఖ్య పెరిగి పుష్కలంగా ఆహారం దొరుకుతుండడంతో వీధి కుక్కల సంఖ్య కూడా ఇటీవల విపరీతంగా పెరిగింది.దాదాపు మేకల మందల్లా అవి మండలంలోని అన్ని ప్రధాన రోడ్లలో కనిపిస్తు న్నాయి. సాధారణంగా మనుషులు చూస్తే దూ రంగా పారిపోయే పరిస్థితి పోయి,మనుషుల పైకి, వాహనాలపైకి అవి ఎగబడుతున్నాయి. ఇటీవలే చిన్న పిల్లల్ని, పెద్దవాళ్ళని సైతం కుక్కలు కరిచిన సంఘటనలు కూడా లేకపోలేదు.దీంతో అటు పాదా చారులు, ఇటు ద్విచక్ర వాహనదారులు రోడ్లమీద తిరగాలంటే ఇబ్బంది పడుతున్నారు. ఉదయం,రాత్రి వేళల్లో పిల్లల్ని ఒంటరిగా బయటికి పంపాలంటే భయంగా ఉంటోందని స్థానికులు పేర్కొంటున్నారు. మండలంలోని సెంటినరీ కాలనీ, పన్నూరు, కల్వచర్ల, రత్నా పూర్, నాగేపల్లి, రాంనగర్ ,వకీల్ పల్లె ప్రాంతాల్లో శునకాల విహారం ఎక్కువగా ఉంటోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి వీధి కుక్కల బెడద తగ్గే విధంగా, వాటికి పిల్లల నియంత్రణకు సంబంధించిన శస్త్ర చికిత్సలు చేపించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## భీమ్ రాజ్ పల్లి లో ఉచిత కంటి వైద్య శిబిరం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపెల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, భీమ్ రాజు పల్లి బొమ్మన కుమార్ (బీబీకే) సౌజన్యంతో, రేకుర్తి కంటి ఆసుపత్రి ఛైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి, వైస్ ఛైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో శుక్రవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. భీమ్ రాజు పల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి వివిధ గ్రామాల నుంచి నేత్ర సంబంధిత వ్యాధులతో బాధపడే రోగులు శిబిరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా 70 మందిని పరీక్షించగా 30 మందిని కంటి ఆపరేషన్ కోసం గుర్తించారు. వీరిని లయన్స్ క్లబ్,రేకుర్తి కంటి ఆసుపత్రి బస్సులో తరలించారు. కంటి చికిత్సలకు వచ్చిన వారికి అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన కుమార్ అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముసుకు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొమ్మెన కుమార్,కార్యదర్శి సాయిని నరహరి, కోశాధికారి శాతల సత్యనారాయణ, లయన్స్ మహంకాళి శేఖర్, తాడూరి సత్యనారాయణ,రెడ్డి,సింగారపు దొంగయ్య, లచ్చయ్య, సత్తయ్య, నరేందర్, కిరణ్, గంగాధర్,రూపేష్, గణేష్,అంకం భూమయ్య పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యం కలిగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

-జగిత్యాల డీఎస్పీ రఘుచందర్

గొల్లపల్లి ప్రభాతవార్త:



మల్లికార్జున స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డీఎస్పీ రఘు చందర్ అన్నారు. వచ్చే నెల ఆరవ తేదీ నుండి గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో జరగనున్న మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా ఆలయాన్ని సందర్శించి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పార్కింగ్ స్థలాలను గుర్తించి వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని సూచించారు, సందర్శనలో ధర్మపురి సీఐ ఏ రామ్ నరసింహా రెడ్డి, గొల్లపల్లి, బుగ్గారం ఎస్సైలు చిర్ర సతీష్ కుమార్, శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, ఈవో విక్రమ్, ఆలయ కమిటీ ట్రస్టీ శాంతయ్య మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పట్ల సతీష్ మృతి

-సంతాపం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డ్ సభ్యుడు శ్రీరంభట్ల సతీష్ కుమార్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. అందరితో కలుపుగోలుగా ఉండే సతీష్ మృతి పట్ల రాష్ట్ర ఐటీ, పరిశ్ర మల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సంతాపం ప్రకటించారు. సతీష్ సోదరుడు శ్రీరంభట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయ కునిగా ఉన్నారు.

## రోడ్డుపై మురుగు నీటితో స్థానికుల అవస్థలు

రామగిరి ప్రభాతవార్త :



అధికారుల అలసత్వమో.. రెస్టారెంట్ నిర్లక్ష్యమోగాని వాడ మీది ప్రజలకు అవస్థలు తెచ్చి పెడుతోంది. గత కొన్నాళ్లుగా రెస్టారెంట్ డ్రైనేజీ పొంగి రహదారి వెంట పారుతున్న పట్టించుకునే వారే లేరని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీటి దుర్గంధం భరించలేమని మండిపడుతున్నారు. రామగిరి మండలం పన్నూరులోని ఓ రెస్టారెంట్ వెనకాల గత కొన్నాళ్లుగా మురుగునీరు పొంగి రహదారి పైన ప్రవహిస్తుంది.అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని స్థానికులు అంటున్నారు. మురుగునీటి దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. మురుగునీరు రోడ్డుపైకి వస్తుండడం వల్ల ఆ రోడ్డుపై నడవాలంటే చిరాకు తెచ్చి పెడుతుందని చెబుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి ,డ్రైనేజీ మరమ్మత్తులు నిర్వహించాలని, మురుగునీరు బయటకు రాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## శ్రీ శిలేశ్వర సిద్దేశ్వర ఆలయంలో ఘనంగా అఖండ రుద్రాభిషేకం

మంథని ప్రభాతవా ర్త



మంథని పట్టణంలోని శ్రీ శిలేశ్వరసిద్దేశ్వర ఆలయ సముదాయంలో శనివారం అఖండ రుద్రాభిషేకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. లోకకల్యాణార్థం కార్తీక మాసశివరాత్రి రోజువారీ రుద్రాభిషేకం 3 సంవత్సరాల 9 నెలలు పూర్తి చేసుకున్న సందర్భంగా 24 గంటల పాటు అఖండ రుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. అందరికీ మంచి జరగాలని (లోకకల్యాణార్థం) ప్రార్థించడం రుద్రాభిషేకాన్ని రోజువారీగా చేయడం అనే ప్రధాన లక్ష్యంతో"నిత్యం రుద్రాభిషేకం" అనే నిరాడంబరమైన ప్రాజెక్ట్ 13 ఫిబ్రవరి 2021న ప్రయోగాత్మకంగా మంథనిలోని శిలేశ్వర, సిద్ధేశ్వర దేవాలయాలలో, ఒక సంవత్సరం కొరకు ప్రారంభించబడింది. భగవంతుని దయతో, ఈ కార్యక్రమం అప్పటి నుండి విరామం లేకుండా కొనసాగుతూ ఉన్నది. అతి త్వరలో 3 సంవత్సరాల 9 నెలల 15 రోజులు పూర్తి కానుంది. పైన పేర్కొన్న వాటిని మరియు ప్రస్తుత పవిత్ర కార్తీక మాసాన్ని కూడా ఒక శుభ సందర్భం గా పరిగణిస్తూ, కార్తీక మాస శివరాత్రి నాడు, శుక్రవారం, 29.11.2024 నాడు అదే ఆలయ సముదాయంలోని శిలేశ్వర ఆలయంలో "అఖండ రుద్రాభిషేకం" అనే మనోహరమైన కార్యక్రమం నిర్వహించాలని సంకల్పించబడింది. ఈ శక్తివంతమైన కార్యక్రమంలో 6 బ్యాచ్‌లలో 24 మంది ఋత్విక్కులు, 24 గంటల పాటు శ్రీరుద్రం పఠిస్తూ, తదనుగుణంగా అభిషేకం చేస్తారు. మరుసటి రోజు, అంటే 30న శనివారం 24 మంది ఋత్విక్కులు కలిసి సిద్దేశ్వర ఆలయంలో శ్రీరుద్రాన్ని ఒక గంట పాటు పఠిస్తూ అభిషేకం, తర్వాత ప్రసాదంగా భోజనాదులు సమకూర్చ బడుతాయి. శ్రీ రుద్రాన్ని పఠించే ఆసక్తిగల భక్తులు, సామూహిక పఠనంలో చేరగలరు. సనాతన ధర్మాన్ని పరిరక్షణ కోసంఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు లోకే మనోహర్, లోకేష్ శరత్, ఆలయ పూజారి దహగం రమేష్ లతో నల్లగొండ శ్రీనివాస్, అవధానుల శ్రీనివాస్, విష్ణు దాస్, భూషణ్, మహావాది శివ, శ్రీరంభట్ల నరహరి, రామడుగు శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## వ్యాపారిని బెదిరించిన కేసులో ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలోని కిరాణా షాపు యజమాని వెంకటరమణ ను బెదిరించిన కేసులో పట్టణానికి చెందిన ఇరువురు వ్యక్తు లను శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి నట్లు మెటుపల్లి సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే కిరాణా సామాను తరలిస్తున్న కారును మెటుపల్లి పట్టణ శివారులో శేఖర్, కార్తీక్ అనే వ్యక్తులు ఆపి, విలేకరులమని చెప్పి బెదిరింపులకు పాల్పడ్డారని వెంకట రమణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఇద్దరు నకిలీ విలేకరులను అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలంలోని మేడిపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారిపై శుక్ర వారం ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టుకు ఢీకొని ఆరే రమేష్(39) అను వ్యక్తి మృతి చెందినట్లు ఇబ్రహీంపట్నం ఎస్ ఐ అనిల్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. మెట్ పల్లి సాయిరామ్ కాలనీ కి చెందిన రమేష్ గత కొంతకాలంగా మేడిపల్లి గ్రామంలో కుల వృత్తి వృత్తి పని చేసుకుంటూ నివాసం ఉంటున్నాడు. స్వంత పని నిమిత్తం మేడిపల్లి నుండి మెట్ పల్లికి ద్విచక్ర వాహనంపై అతివేగంగా వెళుతూ ఇబ్రహీంపట్నం క్రాసింగ్ వద్ద వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనున్న చెట్టును ఢీకొని బండరాళ్లపై పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే చికిత్స నిమిత్తం మెట్పల్లి ప్రభుత్వా సుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందగా, మృతుని భార్య జమున ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్యను పెంచాలి

ధర్మపురి ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతిల సంఖ్యను పెంచాలని మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి వైద్యులను ఆదేశించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రిజిస్టర్లను పరిశీలించారు. డెలివరీల సంఖ్య తప్పుగా ఉందని, అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల 50 డెలివరీలు జరిగేలా చూడాలని ఆదేశించారు. . ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేయించుకునేలా అవగాహన కల్పించాలని ఆసుపత్రి ఆర్ ఎం ఓ రవితో సూచించారు.

## మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించిన వ్యక్తికి రెండు సంవత్సరాల జైలు శిక్ష

పెగడపల్లి, ప్రభాతవార్త:

మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించిన వ్యక్తికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 2 వేలు జరిమానా విధించినట్లు జగిత్యాల జిల్లా డిస్ట్రిక్ సెషన్ జడ్జ్ నీలిమ శుక్రవారం తీర్పు వెలువరించినట్లు పెగడపల్లి ఎస్సై సిహెచ్ రవి కిరణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మద్దులపల్లి గ్రామానికి చెందిన ఏదులా ప్రభాకర్ అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించగా ఇట్టి విషయంలో నిందితునిపై 2020 సంవత్సరంలో పెగడపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సరైన సాక్షాధారాలు కోర్టులో ప్రవేశపెట్టగా విచారించిన అనంతరం కోర్టు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు. నిందితునికి శిక్ష పడడంలో కృషిచేసిన కోర్టు కానిస్టేబుల్ విద్యాసాగర్ ఎస్సై రవి కిరణ్ అభినందించారు.

## గడ్డి మందు తాగి యువకుడి బలవన్మరణం

గొల్లపల్లి ,ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలం లోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన బందారి చిన్న వెంకటేష్ (35) గురువారం గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటా హుటిన కరీంనగర్లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. వెంకటేష్ కు భార్య, ఇద్దరు కూతుళ్ల ఉన్నారు.

# పార్టీలకు అతీతంగా మాలల హక్కుల కోసం ఉద్యమించాలి

భీమారం ప్రభాతవార్త :



డిసెంబరు 1 హైదరాబాదులో మాల హక్కుల కోసం సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో జరిగే మాల సింహ గర్జన హక్కుల కోసం ఉద్యమించాలని మండల అధ్యక్షుడు బక్కూరి నరేష్ అన్నారు. ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రంలోని మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు బక్కూరి నరేష్ నేతృత్వంలో భీమారం మండల కేంద్రంలో ఛలో మాల హలో హైదరాబాద్ సభ పోస్టర్ ఆవిష్కరించారు. మాలల హక్కుల కోసం పోరాటం చేయాలని ఎన్నో ఏండ్ల నుండి వెనుక బాటు తనంతో దూరంగా వున్న మాల కులస్తుల ఆత్మ గౌరవ సభను ప్రతి మాల కులస్తులు రాజకీయ పార్టీలకు అతీతంగా డిసెంబర్ ఒకటవ తారీఖున జరిగే సభకు పెద్ద ఎత్తున హాజరై మాల సింహగర్జనలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్, మన్నెగూడెం మాజీ సర్పంచ్ తేలు నరేష్, వెంకట్రావుపేట్ మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్, రవి, ప్రధాన కార్యదర్శి తలారి సుమన్, మాజీ ఎంపీటీసీ అవ శంకర్, హనుమంతు, బుచ్చిరాజం, లక్ష్మణ్, రాములు, రంజిత్, రవితేజ, అజయ్, తేలు రాజు కుమార్, నరహరి పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## శ్రీ అయ్యప్ప ఆలయ ప్రహరి గోడ నిర్మాణానికి ముందుకు వచ్చిన దాతలు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ అయ్యప్ప ఆలయ అభివృద్ధి పనులలో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణానికి పలువురు దాతలు ముందుకు వచ్చారు. ఆలయ సాంస్కృతిక కార్యదర్శి గెల్లె శ్రీనివాస్ మాధవి దంపతులు రూ. 51వేలు, ఆలయ శాశ్వత సభ్యులు, ప్రముఖ కాంట్రాక్టర్ ఎన్నమనేని మురళీధర్రావు లావణ్య దంపతులు రూ. 25వేల 116 సమర్పించారు. స్థానిక వాస్తవ్యులు, స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు వెగ్యారపు శ్రీరాములుసురక్షణ, రూ. 3 వేల 516, కోరుట్ల వాస్తవ్యులు అయిండ్ల గణేష్ అనూష రూ. 3వేల 516 వివాహ వార్షికోత్సవ సందర్భంగా గోమాతల ఆహారం నిమిత్తం నెల గోగ్రాసం కోసం సమర్పించారు. ప్రహరీ గోడ నిర్మాణానికి, గోగ్రాసానికి విరాళాలు అందజేసిన వారిని ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ, ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తో పాటు పలువురు స్వాములు ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యేను కలిసిన భీమారం మండల ఎమ్మార్పీఎస్ నాయకులు

భీమారం, ప్రభాతవార్త;

భీమారం మండల కేంద్రంలోని పలు గ్రామాల ఎంఆర్పిఎస్ నాయకులు శుక్రవారం రోజున ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసన్ కలిసి భీమారం మండల కేంద్రంలో తమ సంఘ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వీలుగా కొంత భూమిని కేటాయించాలని ఎమ్మెల్యేకు విన్నవించగా దానిపై సానుకూలంగా స్పందించరని నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండలములోని పలు గ్రామాల నాయకులు, యువకులు, పలు ఊరు గ్రామ మాదిగ కుల సంఘ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యువకులు పాలొ ్గన్నారు.

## సఖి సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో తేజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న సఖి సెంటర్ వారిచే విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సఖి సెంటర్ అడ్మిని స్ట్రేటర్ కల్యూరి లావణ్య పర్యవేక్షణలో మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ బి స్వప్న మరియు షీ టీం ఉమెన్ గర్ల్స్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ జి రాజ పూజిత, కేస్ వర్కర్ ఎం భాగ్యలక్ష్మి ఎహెచ్టియు సిహెచ్ సౌజన్య పాల్గొనగా సఖి ఫౌండేషన్ సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ లావణ్య మాట్లాడుతూ పిల్లలకు ముఖ్యంగా మైనర్ వయసులో ఉన్న హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఈ బయట ప్రపంచంలో జరుగుతున్న చెడు ప్రభావాలు గురించి గంజాయి మద్యం సేవించడం గురించి అలవాట్ల వలన జీవితాలు ఎలా కోల్పోవాల్సి వస్తుందని తల్లిదండ్రులకు చెడ్డ పేరు ఏ విధంగా తీసుకొస్తున్నారో ఎలా జైలు పాలు అవుతున్నారు. విద్యార్థులకు ప్రత్యేకంగా ఇంట్లో మొబైల్ వ్యసనం వలన ఎలాంటి చెడు మార్గంలో ప్రయాణిస్తున్నారు అని, మైనర్ అమ్మాయి విషయంలో ఎలాంటి వేధింపులకు గురిచేసిన పోక్సో చట్టం కింద 16 సంవత్సరాల జైలు శిక్షణ అనుభవించాల్సి వస్తుందన్నారు.

## విద్యార్థుల ట్రాఫిక్ అవగాహన ర్యాలీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

ట్రాఫిక్ నియమ, నిబంధనలపై అవగాహన కల్పిస్తూ ఎన్టీపీసీ టౌన్షిప్లోని శ్రీ చైతన్య హైస్కూల్ విద్యార్థులు ఎఫ్సిఐ చౌరస్తాలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించచని వాహనదారులకు పుష్పగుచ్ఛాలు అందిస్తూ ట్రాఫిక్ నియమాల గురించి తెలియజేశారు. ట్రాఫిక్ రూల్స్ నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉదయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ నమ్రత, ఏఓ నరేంద్ర కుమార్, డీన్ అనిల్ కుమార్, ఇన్ఛార్జి శైలజ, పిఈటి శృతి, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులున్నారు.




## తెలంగాణ గల్ఫ్ బాధితులకు కల్వకుంట్ల కుటుంబం క్షమాపణ చెప్పాలి

కోరుట్ల, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గల్ఫ్ బాధితులకు కల్వకుంట్ల కుటుంబం క్షమాపణ చెప్పాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ ప్రాంతం నుండి గల్ఫ్ పోవలసిన అవసరం ప్రజలకు ఉండదని నమ్మబలికి ఇంటికిఒక ఉద్యోగం ఇస్తామని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నమ్మించి ప్రజలను మోసం చేశాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉత్తర తెలంగాణ నుంచి అత్యధికంగా గల్ఫ్ దేశాలకు ప్రజలు వలస వెళ్లారని దీన్ని దృష్టిలో ఉంచుకొని గల్ఫ్ పాలసీ తీసుకొస్తామని ఆనాడు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. కోరుట్ల నియోజకవర్గం లో అత్యధికంగా వివిధ గల్ఫ్ దేశాల్లో మరణించగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు, వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ అధికారిక ఉత్తరం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బాధితుల సమస్యను తెలియజేశారన్నారు.

## ఘనంగా గీతా శ్లోక కంఠస్థ పోటీలు

కోరుట్ల, ప్రభాతవార్త:



తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల లో జరిగిన భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ పోటిల్లో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొని ఆరవ అధ్యాయము లోని 47 శ్లోకాలు విద్యార్థులంతా కంఠస్థం చేశారు. సుమారు జగిత్యాల జిల్లాలోని10 పాఠశాల విద్యార్థులు వివిధ గ్రామాల నుండి ఈ పోటీల్లో పాల్గొనగా మురళి, మణిచరణ్, చిన్నూరి మమత, నాగారపు దీక్ష ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారు. జూనియర్ విభాగంలో సురుకుట్ల చరిత భోగ మనుశ్రీ, కొక్కెర హారిక ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పొందారు. భగవద్గీత 18 అధ్యాయాలు700 పూర్తిగా కంఠస్థం చేసి ఎక్కడ అడిగితే అక్కడ శ్లోకాలు 18 సంవత్సరాలు పైబడిన వారికి జరిగిన పోటీలలో మహిళలు కనులకు విందుగా శ్లోకాలు వల్లి వేశారు. పోల హిమ బిందు, ఆమెటి వనమాల, కంచర్ల లత ప్రథమ ద్వితీయ తృతీయ బహు మతులు పొందారు. జూనియర్ విభాగంలో ఆమెటి శ్రీరామ్ 700 శ్లోకాలు చెప్పి అందరిని అబ్బురపరిచారు.

## బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



బీజేవైఎం రాష్ట్ర శాఖ ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వగా ముందస్తు అరెస్టులో భాగంగా పోలీసులు బీజేవైఎం నాయకులను స్టేషన్కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో కోరుట్ల బీజేవైఎం అధ్యక్షుడు కలాల సాయి చంద్, ప్రధాన కార్యదర్శులు గోనెల రాజశేఖర్ మర్రిపెల్లి నవీన్ ల, ఉపాధ్య క్షుడు ధమ్మా సంతోష్, ఏడమనపెల్లి సాయి, బీజేవైఎం మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి రాజు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు కాంగ్రెస్ నాయకులు

భీమారం, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లాలో కొత్తగా ఏర్పడిన భీమారం మండలానికి నూతన మండల ప్రజా పరిషతత్ కార్యాలయ ఏర్పాటుకు ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కాంగ్రెస్ నాయకులు, మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, జిల్లా నాయకులు నీరటి మల్లేశం, మండల ఉపాధ్యక్షులు పుప్పాల కొమురయ్యా, తోకల నర్సయ్యా, మార్కెట్ కమిటీ వైస్ చెర్మెన్ మిట్టపల్లి రాజారెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్, యస్సి సెల్ అధ్యక్షులు దాసరి గణేష్, మాజీ సర్పంచ్ లచ్చునాయక్, సీనియర్ నాయకులు చెక్కపెల్లి శంకర్, పృట నారాయణ, పుల్లూరి దేవయ్యా, పడాల వెంకటచారి, దువ్వస గంగాధర్,చెక్కపెల్లి సంజీవ్, బొమ్మెన ప్రశాంత్, కొత్తపెల్లి అజయ్, ఎండి హైమద్ తదితర మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కండ్లపల్లి చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ కండ్లపల్లి చెరువులో శుక్రవారం రోజున 1లక్ష 35 వేల చేప పిల్లలను వదిలిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ మత్స్యకారులకు 100 శాతం సబ్సిడీతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే.నియోజకవర్గంలో చల్‌గల్ తిప్పన్నపేట్ తక్కల్లపల్లి చెరువులో చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆప్ క్లోజ్ అవడం వలన కొన్ని చెరువుల్లో చేప పిల్లలను వదలకపోవడం గంగ పుత్రులు తన దృష్టికి తీసుకురాగా వెంటనే కమీషనర్‌తో మాట్లాడి ఆప్ ఓపెన్ చేసి చేప పిల్లలను పంపిణీ కార్యక్రమం మొదలవడం జరిగింది.ప్రభుత్వం గంగపుత్రులకు అండగా ఉంటుందని ప్రజల సమస్యలు పరిష్కారం కోసం తనవంతుగా కృషి చేస్తారని తెలిపారు.అనంతరం చేప పిల్లల పంపిణీ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యేకు గంగపుత్ర సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ సంక్షేమ పథకాలను తోడుగా రేవంత్‌రెడ్డి నూతన పథకాలకు అమలు చేస్తామని గల్ఫ్ కార్మికులు గంగపుత్రులు రైతుల మహిళలు అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేస్తా అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,ఎంపిడివో రమాదేవి,గంగపుత్ర సంఘం అధ్యక్షులు గుమ్మల అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ రుణమాఫీ

**-ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే**

**అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

శనివారం మహబూబ్‌నగర్‌లో రైతు పండుగ సదస్సును పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నారని,జగిత్యాల జిల్లాలో ఎంపిక చేసిన రైతు వేదికల ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రతి ఒక్క రైతు వినాలని ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పిలుపునిచ్చారు.ఎంపిక చేసిన రైతు వేదికలకు రైతులంతా పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ముఖ్యమంత్రి ప్రసంగాన్ని శ్రద్ధగా వినాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు ప్రణాళికలు ముఖ్యమంత్రి ప్రకటిస్తారని తెలిపారు.శుక్రవారం జగిత్యాల కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి సిఎం అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని,ఇందు కోసమే మహబూబ్‌నగర్‌లో పెద్ద ఎత్తున రైతు పండుగ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు విక్రయించిన 72.101 మెట్రిక్ ధాన్యానికి రైతులకు 645.28 కోట్ల డబ్బులు చెల్లించామని తెలిపారు.జిల్లాలో మొదటి విడుత 35541 మంది రైతులకు 188.36 కోట్లు,రెండో విడత 17903 రైతులకు 169.11 కోట్లు,మూడు విడత కింద 12526 మంది రైతులకు 155.33 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగిందని పేర్కొన్నారు.ఇప్పటి వరకు 65.970 మంది రైతులకు 512.81 కోట్ల రుణమాఫీ జరిగిందని చెప్పారు.వివిధ కారణాలతో రుణమాఫీ కాకపోయినా సాంకేతిక కారణాల వల్ల డబ్బులు పడిన రైతుల నుండి గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు ఫిర్యాదులు స్వీకరించారని పేర్కొన్నారు.వివిధ కారణాలతో 19464 మందికి



రుణమాఫీ జరగలేదని వీరితోపాటు రెండు లక్షల పైన ఉన్న రైతులకు రుణమాఫీ ఇంకా జరగలేదని తెలిపారు.కాగా రుణమాఫీ జరగని రైతులందరికీ మాఫీ చేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.జిల్లాలో సుమారు 75 శాతం మంది రైతులకు రుణమాఫీకి అర్హత ఉందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని రుణమాఫీ అయ్యేలా శాయశక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.మహబూబ్‌నగర్‌లో జరిగే ముఖ్యమంత్రి సభకు సంబంధించిన ప్రసంగాన్ని ఎంపిక చేసిన రైతు వేదికల వద్ద ప్రతి ఒక్క రైతు వినాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత,డిఎస్‌వో, జితేంధర్‌రెడ్డి, డిఎంవో,జితేంధర్,జిల్లా వ్యవసాయ అధికారి రాంచంద్రం,సివిల్ సప్లై అధికారులు,ఎల్డీఎం రాజకుమార్,తదితరులు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందన

## భోజన నాణ్యత పరిశీలనకు అధికారులను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో పాఠశాలలో మద్యాహ్నా భోజన నాణ్యతపై అపోహలు ఆందోళన పడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు,భోజన తనిఖీ కొరకు అధికారులు ఏర్పాటు చేయాలని కోరుతున్న తల్లిదండ్రులు అనే వార్త పత్రిక ద్వారా ప్రచురితమైన కథనానికి తక్షణం స్పందన.ప్రచురితమైన కథనానికి స్పందించిన ఎంఈవో నాగభూషణం,ప్రభుత్వ పాఠశాలల్లో మద్యాహ్నా భోజనం తనిఖీ కోసం మండలంలో ప్రత్యేక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ద్వారా ఉత్తర్వులు జారీ అయినట్లు తెలియజేశారు.బీర్‌ఫూర్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఆహార తనిఖీల కోసం ఎంపిడివో ఎంపివో ఎమ్మార్వో డిప్యూటీ ఎమ్మార్వో,ఐసిడిఎస్ సూపర్వైజర్ లను అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆహార తనిఖీల కోసం ప్రత్యేక అధికారులుగా నియమించారు.వీరు తమకు కేటాయించిన పాఠశాలలో ప్రతిరోజు సందర్శించి నిత్య ఆహార తనిఖీలు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేశారు.వార్త కథనానికి స్పందనగా ఉత్తర్వుల్లో భాగంగా నరసింహులపల్లి పాఠశాలలో శుక్రవారం రోజున ఐసిడిఎస్ సూపర్వైజర్ నీలిమ,ఎంఈవో నాగభూషణం మద్యాహ్నా భోజన తనిఖీ నిర్వహించి,విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు.ప్రభుత్వ పాఠశాలలో ఆహారం నాణ్యతపై ఎవరు ఎటువంటి పుకార్లు,అపోహలు పెట్టుకోవద్దని చాలా బలమైన పౌష్టికాహారం సూచి శుభ్రతతో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందేలా తమ వంతుగా కృషి చేస్తున్నామని ఎంఈవో ఐసిడిఎస్ సూపర్వైజర్ నీలిమ తెలిపారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 25వ వార్డులో 10 లక్షలతో,10వ వార్డు లింగంపేటలో 8 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పరిసర గ్రామాలు,శివారు ప్రాంతాలు మున్సిపల్‌లో కలపడం జరిగింది.టిఆర్‌నగర్,శంకులపల్లి,గోవింద్‌పల్లి,లింగంపేట్ తదితర ప్రాంతాల్లో కోట్లలో నిధులు మంజూరు చేసి ఆయా ప్రాంతాల అభివృద్ధికి కృషి చేశాను.లింగంపేట బస్తీ దవాఖానా మంజూరు అయింది.టెండర్ ప్రక్రియ నడుస్తోంది.పట్టణంలో అన్ని కుల సంఘాలకు నిధులు మంజూరు చేశాం.వైకుంఠ దామాలకు సైతం నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశామన్నారు.రేవంత్‌రెడ్డి సహకారంతో జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.పట్టణంలో 12 జోన్‌లను 120 పైగా సర్వే నెంబర్‌లను మార్చడం వల్ల ప్రజలకు ఉపయోగంగా మారింది.పట్టణ ప్రజల ఆహ్లాదానికి 2 కోట్లతో అర్బన్ పారెస్ట్ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,కమీషనర్ చిరంజీవి,స్థానిక కౌన్సిలర్లు,ఆరుముల్ల నర్సమ్మ,పవన్,సిరికొండ భారతి రాజయ్య,దుమాల రాజ్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, తురక రాజిరెడ్డి, నర్సయ్య, రాజేశం, రాకేష్,కిషోర్, చిరంజీవి,నరేష్,ఏఈ శరణ్,కౌన్సిలర్లు,వార్డు నాయకులు అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## రైతు పండుగను విజయవంతం చేయాలి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



మహబూబ్‌నగర్‌లో ఈనెల 30న జరిగే రైతు పండుగ మహాసభకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జగిత్యాల సహకార సంఘం అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సంఘ కార్యాలయంలో సంబంధిత ప్లెక్సీని ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సన్న రకాల వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం రైతులకు ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు.

## మద్యాహ్నా భోజన నిర్వహణలో ఉపాద్యాయుని సస్పెన్షన్ సబబు కాదు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మద్యాహ్నా భోజన నిర్వహణలో ఉపాద్యాయులను సస్పెండ్ చేయడం సబబు కాదని,భేషరతుగా సస్పెన్షన్ ఎత్తివేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్,కలెక్టర్‌ను కోరారు.మంగళవారం మల్యాల మండలంలో పలు పాఠశాలల్లో ఎస్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.అనంతరం వివిధ పాఠశాలలు జరిగిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ మద్యాహ్నా భోజన నిర్వహణలో ఎన్నో సమస్యలు ఉన్నాయని,ఎన్నో ఏళ్లుగా మద్యాహ్నా భోజన కార్మికులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వ వాళ్ల సమస్యలు పరిష్కరించకుండా ఉపాద్యాయులని మాత్రమే బాధ్యులుగా చేస్తూ బోధనేతర పనికి శిక్ష వేయడం అన్యాయం అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మద్యాహ్నా భోజన కార్మికులకు చెల్లిస్తే నాణ్యమైన భోజనం పేద విద్యార్థులకు అందుతుందన్నారు.ఉపాద్యాయులను భోజనానికి కాకుండా బోధనకు పరిమితం చేయాలని,మద్యాహ్నా భోజన నిర్వహణలో ఉపాద్యాయులను తప్పించి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పూర్తిగా అప్పగించాలని తమిళనాడు తరహాలో ప్రత్యేక ఏజెన్సీల ద్వారా నిర్వహించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొండేరి గంగాధర్,గుర్రం తిరుపతిరెడ్డి,గుండెల నరేష్ తదితరులు ఉన్నారు.

## వాల్మీకి ఆవాసం జగిత్యాలకు వాటర్ ఫిల్టర్ అందజేసిన జిల్లా ఎవిఓపిఎ అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



వాల్మీకి ఆవాసం జగిత్యాలలో దాదాపు తల్లి లేదా తండ్రి ఇద్దరు లేని 60 మంది పిల్లలు చదువుకుంటున్నారు.వారి దాహార్తి తీర్చడానికి వాటర్ ఫిల్టర్ అవసరం ఉన్నదని ఎలగందుల కైలాసం,ఉపకోశాధికారి వాల్మీకి ఆవాసం గారి ద్వారా తెలుసుకున్న జిల్లా ఎవివోపిఎ అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్ తన కుమారుని జన్మదినం సందర్భాన్ని పురస్కరించుకొని 60 మంది పిల్లలకు సరిపోయే పెద్ద వాటర్ ఫిల్టర్ ట్యాంక్,ఇనుప టేబుల్‌ను వారి ధర్మపత్ని సుమలత,మనుమడు,జక్కు శ్రీయాన్ ఆగస్త్య చేతులమీదుగా వాల్మీకి ఆవాసం జగిత్యాల యాజమాన్యానికి అందజేసి తన దాతృత్వంను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కైలాసం, నర్సింగరావు, విశ్రాంత ఉపాద్యాయులు,సత్యనారాయణ,మల్లేశం,వాల్మీకి ఆవాసం ఇంచార్జీ మరికొంతమంది పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే..

**-తెరచాటు రాజకీయాలకు వారికి పెట్టింది పేరు**

**-మెట్ పల్లి కాంగ్రెస్ పట్టణ, మండల నాయకులు**

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంపై అనవసరపు విమర్శలు, ఆరోపణలు చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని, తెరచాటున రాజకీయాలు చేయడంలో వారికి పెట్టింది పేరని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మెట్ పల్లి మాజీ జడ్పీటీసీ ఆకుల లింగారెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. గత పది సంవత్సరాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారం చెలాయించిన బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం లేకనే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను సహకారం చేసిన కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టారని తెలిపారు. ఈ విషయాన్ని బీజేపీ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశ, రాష్ట్రాల అభివృద్ధిని పక్కనపెట్టి మత రాజకీయాలను చేయడం మాత్రమే పనిగా పెట్టుకున్నదని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కులాలను, మతాలను విడగొట్టే ప్రయత్నం చేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అనుగుణంగా పాలనను అందించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైనందునే మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో తక్కువ సీట్లకు పరిమితం చేసి ప్రజలు జలక్ ఇచ్చారని గుర్తు చేశారు. ఇక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన బీఆర్ఎస్ పార్టీని గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం ఇవ్వకుండా ఆ పార్టీకి పుట్టగతులు లేకుండా చేసిన విషయం మర్చిపోవద్దన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సైతం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడగొట్టడానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పనిచేసిన విషయం ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. కాగా అధికార దాహంతో స్వార్థ రాజకీయాలు చేస్తే ఏ పార్టీకైనా ప్రజల్లో విశ్వాసం ఉండకుండా పోతుందని, ఈ విషయాన్ని బీజేపీ పార్టీ గుర్తుంచుకోవాలని హితువు పలికారు. తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించి అధికారాన్ని అప్పగించారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి అధిష్ఠానం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బీజేపీ పార్టీ నేతలు మతిభ్రమించి అనవసరపు విమర్శలకు పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. జగిత్యాల జిల్లాలో ఏకైక వ్యవసాయ ఆధారిత పరిశ్రమ అయినా ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని నాశనం చేసిందే బీఆర్ఎస్ ప్రభుత్వమని, అప్పట్లో ఆ ప్రభుత్వం కర్మాగార లేఆఫ్ ప్రకటించినప్పుడు బీజేపీ నేతలు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ముత్యంపేట చక్కెర కర్మగారాన్ని పునరుద్ధరణ చేయడానికి కసరత్తులు ప్రారంభించిందని, ఈ విషయం తెలుసుకోకుండా బీజేపీ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, అనవసరపు రాద్ధంతాలకు పోయి బీజేపీ నాయకులు తమ విలువను పోగొట్టుకోవద్దని సలహా ఇచ్చారు. ఈ సమావేశంలో మెట్ పల్లి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పన్నాల మాధవరెడ్డి, మార్గం గంగాధర్, పార్టీ నాయకులు పిప్పెర రాజేష్, చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, బుర్ర మహేందర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# మెట్‌పల్లి వార్త



## పేదలకు వరం సీఎం సహాయ నిధి

**- చెక్కులను పంపిణి చేసిన సుజిత్ రావు**

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త



నిరుపేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అన్నారు. శుక్రవారం మెట్ పల్లి లోని వారి నివాసంలో సీఎం సహాయ నిధి చెక్కులను 12 మంది లబ్ధిదారులకు రూ 6,25,478 రూపాయల విలువ గల చెక్కులను టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు లబ్ధిదా రులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, కల్లెడ గంగాధర్, యండి జఫర్, బైండ్ల శ్రీకాంత్, మొగిలి రాజేందర్, నిమ్మల రాజు తదితరులు ఉన్నారు.

---

## చెట్లను నాటండి.. పర్యావరణాన్ని కాపాడండి

ప్రభాతవార్త, మెట్ పల్లి టౌన్

ఈరోజు మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ శుక్రవారం డ్రై డే పురస్కరించుకొని 19 వార్డులో దోమల నివారణ కొరకు యాంటీ లార్వా స్ప్రే చేయడాన్ని మరియు బ్లీచింగ్ చల్లడాన్ని పరిశీలించారు మరియు వన మహోత్సవములో భాగంగా నేషనల్ హైవే డివైడర్లపై నాటిన మొక్కలను కటింగ్ చేస్తుండగా పరిశీలించి నాటిన మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీరు పట్టడం జరిగింది కమిషనర్ గారు మాట్లాడుతూ అన్ని వార్డులలో దోమల నివారణ కొరకు యాంటీ లార్వా స్ప్రే చేస్తున్నామని మరియు మురికి కాలువలు తీయించి బ్లీచింగ్ చల్లుతున్నామని తెలిపినారు ప్రజలందరూ మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపినారు ఇంటి నుండి వెలువడే తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ ఆటోలకు అందివ్వాలని కోరినారు వార్డులలో ఇండ్ల లోపల బయట నీరు నిల్వ ఉన్న కుండీలను నిల్వ ఉన్న నీటిని తొలగించి కుండిలను బోర్లా వేయాలని, ప్రజలు మీ ఇళ్లలో ఉన్న కుండీలలో నీరు నింపి వాడకుండా పెట్టకండి అలా ఉంచితే ఆ నీటిలో ఆంటీ లార్వా తయారై డెంగ్యూ వ్యాధులు రావచ్చును ప్రజలందరూ మీ ఇళ్లలో ఉన్నటువంటి కుండీలలో నిల్వ ఉన్న నీటిని మూడు రోజులకు ఒకసారి తొలగించాలని తెలిపినారు అనివార్డులలో ఫాగింగ్ చేయించ బడుతుందని తెలిపినారు వన మహోత్సవంలో భాగంగా నేషనల్ హైవే నాటిన మొక్కలకు



కటింగ్ చేస్తుండగా మరియు ట్యాంకర్ ద్వారా నీరు పట్టడానికి పరిశీలించడం జరిగిందని ఎప్పటికప్పుడు డివైడర్లపై పిచ్చి గడ్డిని తొలగించి ట్యాంకర్ ద్వారా ప్రతిరోజు నీరు పట్టాలని ఆదేశించినారు హరితహారం మరియు పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపినారుఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఆర్ ఐ అక్షయ్ టిపిఒ రాజేంద్రప్రసాద్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ నరేష్ పాల్గొన్నారు

---

## మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలం లోని ఆత్మకూర్ గ్రామంలో అంబేడ్కర్ కూడలి వద్ద మాల సంఘం ఆధ్వర్యంలో భీమాలల సింహగర్జనకి పోస్టర్ ను శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లా డుతూ..రాష్ట్రంలో మాలల జనాభా తక్కువగా చూపించి,మాల కులస్తులకు అందాల్సిన రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు అందకుండా అణచి వేస్తున్నారని అన్నారు.రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేడ్కర్ కల్పించిన రిజర్వేషన్లు రక్షించుకునేందుకు డిసెంబరు 1 వ తేది ఆదివారం రోజు హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగే కార్యక్రమానికి మాల లు అందరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల సంగం నాయకులు నేరెళ్ళ శ్రీనివాస్,నేరేళ్ల లక్ష్మన్, రాజశేఖర్,పసుల సుమన్,రమేష్,అంబటి చంద్రమోహన్, ప్రభాకర్,మురళీ, గంగారాం,పొట్ట రమేష్,రాకేష్,సృజన్,ఋషి,రాజేశ్,పుర్రె చిన్న నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## రైతుల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు**

మల్లాపూర్, ప్రభాతవార్త:



రైతుల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో శుక్రవారం రోజున ఆయన పర్యటిం చారు. ఇందులో భాగంగా చిట్టాపూర్ గ్రామంలో వివిధ కారణాలతో అనారోగ్య పాలైన పలువరి కుటుంబాల పరామర్శించారు. గుండంపల్లి గ్రామంలో 12 లక్షల రూపాయలతో మంజూరైన అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు, సాతారం గ్రామంలో గల్ఫ్ లో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి మంజూరైన 5 లక్షల ప్రొసిడింగ్ పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు, రేగుంట గ్రామంలో వాగు మార్ట్ సందర్శించి అధికారులతో మాట్లాడి గ్రామస్తులకు మాటి చ్చారు, వేంపల్లి వెంకట్రావుపేట గ్రామస్తుల కోరిక మేరకు బైపాస్ రోడ్డు మంజూరు జరిగేలా చేస్తానని తెలిపారు, గొర్రెపల్లి గ్రామంలో పెద్ద చెరువును అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మల్లాపూర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత నర్సయ్య, వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జలపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిపురం రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, మర్రిపల్లి మల్లయ్య, గాజుల రాజారెడ్డి, నల్ల రాజన్న, బాపు రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, మిట్టపల్లి జీవన్ రెడ్డి, గోపిడి రాజశేఖర్ రెడ్డి, పలువురు కార్యకర్తలు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

## అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ

మల్లాపూర్,ప్రభాతవార్త:

మండలం లోని గుండంపల్లి గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ భవన నిర్మాణానికి కోరుట్ల కాంగ్రెస్ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు భూమి పూజ చేశారు. కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వమని, సీఎం రేవంత్ రెడ్డి హయాంలో అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జలపతి రెడ్డి, నాయకులు పుండ్ర శ్రీనివాస్, సిరిపురం రవీందర్, అంగన్వాడి సూపర్వైజర్ శాంతమ్మ, గాజుల రాజారెడ్డి, సరికెల మహిపాల్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



---

## మెట్‌పల్లిలో డిఆర్ఐ అధికారుల గాలింపు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మెట్ పల్లి పట్టణంలో హైదరాబాద్ మసాబ్ ట్యాంక్ కు చెందిన డిఆర్ఐ అధికారులు పరారీలో ఉన్న ఒక వ్యక్తి ఆచూకీ కోసం శుక్రవారం పలు ప్రాంతాల్లో ఆరా తీశారు. ఇతర రాష్ట్రానికి చెందిన బంగారం కరిగించే ప్రదీప్ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా మెట్ పల్లి లో బంగారం కరిగించే పని చేస్తుండగా.. సుంకం చెల్లించకుండా బిస్కెట్ బంగారం పలువురికి అక్రమంగా సరఫరా చేస్తున్నాడని నెపంతో.. గత రెండు నెలల క్రితం డిఆర్ఐ అధికారులు మెటుపల్లి కి రాగా అతని దుకాణం మూసి ఉండడంతో సీల్ వేసి నోటీసులు అతికించారు. కాగా అప్పటి నుంచి సదరు వ్యక్తి పరారీలో ఉన్నట్లు.. సదరు వ్యక్తి ఆచూకీ కోసం డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ (డిఆర్ఐ) కి చెందిన అధికారి దుకాణం సమీపంలోని వ్యక్తులతో పాటు కుటుంబ సభ్యులను అడిగినట్లు తెలిసింది.

# డబుల్ రూమ్ డ్రాలో రానివారికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి ప్రాధ్యాన్యత ఇవ్వాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త



డబుల్ బెడ్ రూమ్ డ్రాలో రానీ వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి ప్రాధాన్యతగా గుర్తించి నివేశస్థలంతో పాటు ఇల్లు నిర్మించు కోవ డానికి 5,00,000 ఇవ్వాలని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్‌రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి ముశం రమేష్ అన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ఇల్లు లేక కిరాయికుంటూ తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు. తెలంగాణ వచ్చినంక సొంత ఇల్లు వస్తుందని ఆత్మగౌరవంతో బతకవచ్చు ఆశ తోటి ఎదురుచూసిన వారి ఆశలు అడి ఆశలు పోయాయి గత ప్రభుత్వంలో అనేక సర్వేలు నిర్వహించి ఎంపిక చేసి అందరికీ సరిపోయే అన్ని నిర్మించకుండా డ్రా,ద్వారా ఎంపిక చేయడం వలన వీరికి అన్యాయం జరగడం జరిగింది దాంతోపాటు అప్పుడు అధికారులు సరియైన సర్వే నిర్వహించకపోవడంతో అనర్హులకు కూడా చాలామందికి డబుల్ బెడ్ రూమ్ రావడం జరిగింది అన్నారు. అసలైన నిరుపేదలకు అన్యాయం జరిగిన పరిస్థితి తలెత్తింది లంచాలు ఇవ్వకపోవడం వల్ల కొంతమందిని ఎంపిక చేయలేదు అన్నారు. నిజమైన అర్హులైన వాళ్ళందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండి ఇందిరమ్మ ఇండ్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు కోడం రమణ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ ,ఎలిగేటి రాజశేఖర్ బె జిగం సురేష్. వీరేశం మోర తిరుపతి నల్ల బాలు దాసరి రూప గట్ల సప్న బోనాల లక్ష్మి పాల్గొన్నారు




# రైతు పండుగ మహాసభ విజయవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్ లో శనివారం నిర్వహించే రైతు పండుగ మహాసభను విజయవంతం చేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ పిలుపు నిచ్చారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో డైరెక్టర్లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మండల వ్యాప్తంగా ఇప్పటివరకు దొడ్డు రకం దాన్యం దాదాపు 1,80,502 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. సన్న రకం వడ్లు కొనుగోలు చేస్తున్నట్లు వాటికి ప్రభుత్వం క్వింటాలకు అదనంగా రూ.500 బోనస్ చెల్లిస్తున్నట్లు వివరించారు. మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించే రైతు పండుగ మహాసభకు అధిక సంఖ్యలో రైతులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా రైతు పండుగ పురస్కరించుకొని మండల పరిధిలోని నిర్మాణ గ్రామంలో రైతు



పండుగ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి, డైరెక్టర్ లు ఉప్పల కృష్ణమూర్తి, కోటలింగం, బాల్ రెడ్డి, విట్టల్ నాయక్, ఎడబోయిన ప్రభాకర్, అజాం, కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్, తోపాటు సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రతి పరీక్షలో రాణించేలా సిద్ధం చేయాలి

**-విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలి**

**-కలెక్టర్ సందీప్ కుమార్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

విద్యార్థులు ప్రతి పరీక్షలో రాణించేలా సిద్ధం చేయాలని టీచర్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధి చిన్న బోనాలలోని గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, విద్యాలయం ఆవరణ, కిచెన్ గది, కూరగాయలు, బియ్యం, కోడిగుడ్లు, పండ్ల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాలయం ఆవరణ స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు? అని ఆరా తీశారు. మొత్తం 548 మంది విద్యార్థులు చదువుతున్నారని ప్రిన్సిపాల్ థెరిసా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం విద్యార్థులను



మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ అంశాల్లో ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు.ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. ఇక్కడ విద్యాలయం టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూమి పూజ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలన

గంభీరావుపేట . ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలంలోని గోరంటాల గ్రామంలో రూ. 62 లక్షలతో నిర్మించే వంతెన నిర్మాణం, దమ్మన్నపేట గ్రామంలో రూ. 24 లక్షలతో పూర్తయిన పల్లె దావాఖాన ప్రారంభోత్సవ ఏర్పాట్లను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి చేతుల మీదుగా శనివారము వంతెన నిర్మాణానికి భూమి పూజ, పల్లె దావఖాన ప్రారంభోత్సవం చేయనున్నారు . ఏర్పాట్లు పరిశీలించిన వారిలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్. జిల్లా ఉపాధ్యక్షులు కొమురిశెట్టి తిరుపతి. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు, కాంగ్రెస్ నాయకులు మూల రామచంద్రారెడ్డి, అంజిరెడ్డి, అంజా గౌడ్ భూమరాజం, అజ్మీర భాస్కర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సైన్స్ టాలెంట్ టెస్టులో రాష్ట్ర స్థాయికి విద్యార్థులుఎంపిక

గంభీరావుపేట, ప్రభాతవార్త:



చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రంగినేని ట్రస్టులో నిర్వహించిన జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో పాఠశాలకు చెందిన విష్ణు ప్రియ, మణిదీప్, వర్ష లు ప్రథమ స్థాయిలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు సుమలత, బాబు జాన్, శ్రీనివాస్, అంజుమ్, రేణుక, చంద్రశేఖర్, సుహాసిని విద్యార్థులను అభినందించారు.

## ఎజెండా లేకుండా చర్చలు ప్రారంభించిన గుర్తింపు సంఘం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎలాంటి ఎజెండానే లేకుండా సింగరేణి యాజ మాన్యంతో గుర్తింపు సంఘం చర్చలు ప్రారం భించి, కార్మికులకు నిరాశ మిగిల్చిందని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో 12 డిమాండ్లపై చర్చలు జరిపిందని, కనీసం వాటిపై కూడా ఎలాంటి పురోగతి లేకుండా చర్చలు వాయిదా పడ్డాయని, కార్మికుల ఆశయాలను గుర్తింపు సంఘం అడియాశలు చేసిందని ఆయన పేర్కొన్నారు. వచ్చే నెలలో సంస్థ సిఅండ్ఎండి వద్ద జరిగే చర్చలలో ప్రధానమైన డిమాండ్లు ఎన్నికల ముందు ఎఐటియుసి యూనియన్ మేనిఫెస్టోలోని 48 డిమాండ్లను నెరవేర్చేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

## గిరిజన డిగ్రీ కళాశాలలో ఉచిత చర్మవ్యాధుల వైద్య శిబిరం

తంగళ్ళపల్లి,నవంబర్ 29,ప్రభాతవార్త:

లయన్స్ క్లబ్ ఆఫ్ సిరిసిల్ల ఆధ్వర్యంలో తంగళ్లపల్లి మండలం కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు "ఉచిత చర్మ వ్యాధుల చికిత్సా శిబిరం" ఏర్పాటు చేశారు. డెర్మోటాలజిస్ట్ డాక్టర్ అస్మా అంజుమ్ విద్యార్థినులకు చర్మ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.అనంతరం హెల్త్ క్యాంప్ నిర్వహించి విద్యార్థినులకు పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సిరిసిల్ల ప్రెసిడెంట్ బచ్చు భాను చందర్,సెక్రెటరీ దోర్నాల శ్యామ్ సుందర్ రెడ్డి, అనంతుల శివప్రసాద్ ,జోన్ చైర్ పర్సన్ మడుపు నవీన్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## మిడ్ మానేరులో పింజర్ల బెడద

**- భయాందోళనలో మత్స్యకారులు..**

తంగళ్ళపల్లి,నవంబర్ 29,ప్రభాత వార్త:



తంగళ్ళపల్లి మండలం గోపాల్ రావు పల్లె పరిధిలోని మిడ్ మానేరులో శుక్రవారం తెల్లవారు జామున మత్స్య కార్మికులు చే పలు పట్టేందుకు వెళ్లగా వలకు పింజర చిక్కింది.నిత్యం పింజార్లు వలలో పడడంతో మత్స్యకారులు భయాందోళనకు గురవుతున్నారు.

## విద్యార్థులకు స్వెటర్ల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం పాఠ శాల విద్యార్థులకు శుక్ర వారం స్వెటర్లు పంపిణీ చేశారు. దాదాపు 65 మంది విద్యార్థులకు మం డల విద్యాధికారి సంటి గంగారం చేతుల మీదుగా స్వెటర్లను విద్యార్థులకు అందజేశారు. పాఠశాల చెందిన ఉపాధ్యాయురాలు శైమారాన తన సొంత ఖర్చులతో విద్యార్థులకు స్వెటర్లను అందించారు. స్వెటర్లను అందించిన ఉపాధ్యాయురాలును ఈ సందర్భంగా పాఠశాల ఉపా ధ్యాయ బృందం అభినందించారు. ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానో పాధ్యాయులు బరిగెల దేవయ్య, ఉపాధ్యాయులు ఎండి ఫసియొద్దీన్, రవి, శైమారాణ, రజని, జా హేదా, రిజ్వాన లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు పండగకు రైతు సోదరులు అందరూ తరలిరావాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



రైతు పండుగకు రైతు సోదరులందరూ తరలిరావాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ఈ నెల 30 వ తేదీన రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహిం చుకోవడం జరుగుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రైతు పండుగ వేడుకల్లో భాగంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా నుండి రైతులను ఉద్దేశించి . జిల్లాలోని 13 మండలాల రైతు వేదికలలో ఈ కార్యక్రమము నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని రైతు సోదరులందరూ తమ గ్రామాలకి సమీపంలో ఉ న్న రైతు వేదికలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, సీఎం ప్రసంగాన్ని వీక్షించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

# ఉచిత ఫిజియోథెరపీ సేవా కేంద్రంను వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత వయో వృద్ధుల ఫిజియోథెరపీ కేంద్రంను అవసరమైన ప్రజలు ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తనిఖీలో భాగంగా ఉచిత వయోవృద్ధుల ఫిజియోథెరపీ సేవా కేంద్రంను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆపరేషన్ జరిగిన వారికి, నడుం నొప్పి, మెడ నొప్పి, దీర్ఘకాలిక నొప్పులు భారీన పడిన వారు, పక్షవాతం, వెన్నుపూస సమస్యలు, డిస్క్ సమస్యలు ఉన్న వారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రంను ఉపయోగించుకోవాలని అన్నారు. ఫిజియోథెరపీ సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులలో డబ్బులు




వృథా చేసుకోవద్దని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఆర్.ఎం.ఓ. రవీందర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# వేములవాడలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు రంగం సిద్ధం

- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 1000 గజాయల స్థలం కేటాయింపు
- త్వరలోనే సొసైటీ గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా భూమి పూజ
- హర్షం వ్యక్తం చేస్తున్న వేములవాడ, పరిసర ప్రాంత ప్రజలు

**వేములవాడ, ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వేములవాడలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు రంగం సిద్ధమవుతుంది. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంబంధించిన బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు వేములవాడలో ఏర్పాటు కానుంది. బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 1000 గజాల స్థలాన్ని ఇప్పటికే కేటాయించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంత రావు రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులకు స్థల కేటాయింపు పత్రాలను అందజేశారు. అత్యవసర సమయంలో రక్తం కావాల్సి న వారికి వేములవాడలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుతో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రజలకు ఇబ్బందులు తీరనున్నాయి. వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుతో ఈ ప్రాంతంతోపాటు జిల్లా ప్రజలకు, రాజన్న భక్తులకు అత్యవసర సమయాల్లో రక్తం సులువుగా దొరుకుతుందని, అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతోనే బ్లడ్ బ్యాంక్‌ను వేములవాడలో ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతానికి భవన నిర్మాణం కోసం ఆసుపత్రి ఆవరణలో 1000 గజాల స్థలాన్ని కేటాయించినట్లు, భవన నిర్మాణం పూర్తయిన తరువాత ఇంకా అవసరమైన స్థలం కేటాయించేందుకు సైతం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుతో రక్త పరీక్షలు, ప్లాస్మా, ప్లేట్లెట్స్ తగ్గడం, పెరగడం, తలసేమియాతో బాధ పడుతున్న బాధితులకు రక్త సమస్యలకు సంబంధించి పరిష్కారం దొరకనుందని,



స్థానికంగా బ్లడ్ బ్యాంక్ లేకపోవడంతో కరీంనగర్, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, ఈ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుతో సమస్యలన్నీ తీరనున్నాయని తెలిపారు. జిల్లాకు సంబంధించిన రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌ను వేములవాడలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్న సొసైటీ గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర గవర్నర్, సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులకు వేములవాడ ప్రాంత ప్రజల తరుపున ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాగా త్వరలోనే రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణంకు భూమి పూజ జరుగనుంది. దీంతో వేములవాడతోపాటు, పరిసర ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ రెడ్‌క్రాస్ సొసైటీకి, ఇక్కడ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేస్తున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# నేటి తరానికి స్ఫూర్తి ప్రధాత అహల్య బాయి హోల్కర్

**సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్‌జీ**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భారతదేశంలోనే శక్తివంతమైన మహిళామణి,రాణి అహల్యాదేవి అని సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్‌జీ అన్నారు.అహల్యా భాయ్ హోల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఆమె జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు.వాల్మీకి ఆవాసం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అప్పాల ప్రసాద్ జీ మాట్లాడుతూ 1767 నుండి 1795 వరకు ఇండోర్ రాజ్యాన్ని పరిపాలించిన అహల్యాబాయి హోల్కర్ గొప్ప పరిపాలన దక్షురాలే కాకుండా ఛత్రపతి శివాజీ మహారాజ్,శంకరాచార్యులలో ఉన్న విశాల దృష్టి,ఆర్య చాణుక్యుని పాలన,దౌత్య నీతులను పునికి పుచ్చుకొని రాజ్యపాలన సాగించిందన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు బదరీనాథ్,కేదారినాథ్,యమునోత్రి,గంగోత్రిలలో అనేక సౌకర్యాలు కల్పించడమే కాకుండా యాత్రికులకు వసతి గృహాలను



నిర్మాణం చేసిందన్నారు.విదేశీ దురాక్రమణదారులచే ధ్వంసమైన కాశీవిశ్వనాథ మందిర్,సోమనాథ దేవాలయం,శ్రీశైల మల్లికార్జున దేవాలయంను పునరుద్ధరించిందన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక విభాగ్ కార్యదర్శి రామారావు, భూమారెడ్డి, సూర్యారాయణ,పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, యువతులు సమస్య ఉంటే నిర్భయంగా పోలీస్‌లను సంప్రదించండి

**మహిళల రక్షణ కొరకే షీటీం,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీంలు**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విద్యార్థినులు,మహిళలు అభద్రత భావానికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో షీటీం,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీం,తెలంగాణ మహిళ రక్షణ విభాగంచే నూతనంగా రూపొందించిన వాల్ పోస్టర్లను ఎస్పీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు బాలికల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు,బాలికలు,అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో పరిచయమయ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం ఉండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లో గాని,మరెక్కడైన లైంగిక వేధింపులకు గురైవుతున్న అలాగే ర్యాగింగ్ లాంటి వాటికి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విద్యార్థులను బాలికలు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతాయిలు



మహిళలను, యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆకతాయిలపై నిరంతరి షీటీం బృందాలు పర్యవేక్షణ చేస్తున్నాయని అన్నారు.మహిళలు,యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా 8712670783 డయల్ 100కు సమాచారం ఇవ్వగలరు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీంరావు,డిఎస్పీలు రవీంద్రకుమార్,రఘుచందర్,రాములు,ఎస్పీ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ ఆలీఖాన్,ఎస్సైలు గీత,శ్వేత పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన కాంగ్రెస్ అధ్యక్షురాలు లావణ్య

**హుజురాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న సంకల్పంతో ఇటీవలనే మెస్ చార్జీలు పెంచి, చుట్టుపక్కల రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. అలాంటిది దూరదృష్టవశాత్తు వారం రోజులుగా, అక్కడక్కడ మధ్యాహ్న భోజనంలో చిన్న చిన్న సంఘటనలు చోటు చేసుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథకాన్ని సీరియస్‌గా తీసుకుందని, అందులో భాగంగానే హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం నుండి పరిశీలించడం జరుగుతున్నదని మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య అన్నారు. ఇందులో భాగంగానే మండలంలోని శాలపల్లి, ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, భోజనం సమయంలో ఆహారాన్ని పరిశీలించి, విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి వారితో భోజనం చేసినట్లు లావణ్య తెలిపారు. భోజనం మన ఇంటిలో చేసుకుని తిన్న మాదిరిగానే సుచిగా శుభ్రంగా ఉందని, వంటగది, పరిసరాలు శుభ్రంగా ఉన్నాయని లావణ్య తెలిపారు. విద్యార్థులకు పరిశుభ్రమైన మంచినీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి లావణ్య విజ్ఞప్తి చేసింది. ఆమె వెంట ఇందిరానగర్ గ్రామపంచాయితీ మాజీ వార్డు సభ్యురాలు దుబాసి స్వరూపతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 14 రైతు వేదికలలో రైతు పండుగ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు పండుగ మహాసభ కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లాలో ఉన్న 14 రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసాదం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు శనివారం రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా నుంచి రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారని, ఈ కార్యక్రమం జిల్లాలో ఉన్న 14 రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసారం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతు సోదరులు అందరూ తమ గ్రామాలకు సమీపంలో ఉన్న రైతు వేదికలకు తరలి వచ్చి ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించాలని పేర్కొన్నారు.

# ఉల్లాసంగా, ఉత్సాహంగా చెట్ల తీర్థాలు

- వన భోజనాలకు పెద్ద ఎత్తున తరలిన మహిళలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కార్తీక మాసం పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు చెట్ల తీర్థాలకు వెళ్లి ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని ఆర్యవైశ్య భవన్ నుంచి సర్వీస్ బస్సులలో పెద్ద ఎత్తున మహిళలు, వ్యాపార వేత్తలు పెద్దపల్లి జిల్లా రాగినేడుకు చెట్ల తీర్థానికి తరలివెళ్లారు. ముందుగా అమ్మవారికి పూజలు చేసి, నైవేద్యం సమర్పించారు. అమ్మవారి కృప ఎల్లవేళల తమ పిల్లా పాపలపై ఉండాలని, ఆయురారోగ్యాలతో చల్లంగా ఉండేలా దీవించాలని ఈ సందర్భంగా అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం పెద్ద ఎత్తున మహిళలు వన భోజనాలు చేపట్టారు. కార్తీక మాసం పర్వదినాన వన భోజనాలు చేస్తే చాలా మంచిదని, వందల సంవత్సరాల క్రితం మన పెద్దలు ఈ విధానం పాటిస్తున్నారని, వనభోజనాలకు వెళ్లి కోరికలు కోరుకుంటే అవి నెరవేరుతాయనే నమ్మకం అప్పటి నుంచి వస్తుందని, అందుకే కార్తీక మాసంలో వన భోజనాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.



# రైతులకు డీలర్లు సరైన సూచనలు ఇవ్వాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ప్రభాతవార్త:** విత్తనాలు, ఎరువుల కోసం వచ్చిన రైతుకు ఇన్ పుట్ డీలర్లు సరైన సలహాలు, సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కృషి భవనంలో ఇన్ పుట్ డీలర్లకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై డిప్లమా కోర్సు శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. 40 మంది డీలర్లకు సంవత్సరం పాటు వారానికి ఒకరోజు ఈ శిక్షణ ఇవ్వనున్నారు. క్షేత్రస్థాయిలో డీలర్లను వివిధ పరిశోధన కేంద్రాలకు, వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లనున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎక్కువగా డీలర్లని నమ్ముతారని, అందువల్ల రైతుల ద్వారా డీలర్లకు సరైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకుగాను ఈ శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ శిక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం గురించి తెలియజేస్తామన్నారు. వారు రైతులకు సూచిస్తారని తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతు ఎంత ముఖ్యమో డీలర్లు అంతే ప్రధానమని అన్నారు. డీలర్లను రైతులు నమ్ముతారని, వారి సలహాలను రైతులు తప్పనిసరిగా పాటిస్తారని తెలిపారు. సొంత లాభం కోసం కొంతమంది డీలర్లు రైతులను మోసగిస్తూ నాసిరకం ఎరువులు, విత్తనాలు విక్రయిస్తున్నారని అన్నారు. దీనివల్ల రైతు కుటుంబం 6 నెలల




శ్రమ వృధా అవుతుందని ఆవేదన చెందారు. విడిగా విత్తనాల విక్రయం, గడువు తేదీ ముగిసిన ఎరువులు, విత్తనాలు, నకిలీ పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. రైతుకు లాభం చేకూర్చే సూచనలు ఇస్తూ నాణ్యమైన విత్తనాలు విక్రయించాలన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాగ్యలక్ష్మి, ఆత్మా పీడీ చత్రు నాయక్, డిహెచ్ఓ శ్రీనివాస్, శాస్త్రవేత్తలు మధుకర్, మహేష్, రైతు శిక్షణా కేంద్రం అధికారి మమత, స్రవంతి పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ప్రభాతవార్త:** దివ్యాంగుల కోసం ప్రతి సోమవారం మధ్యాహ్నం ఒకటి నుంచి రెండు గంటల వరకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. దివ్యాంగుల జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. దివ్యాంగులకు ఇచ్చిన వాహనాల రిజిస్ట్రేషన్లకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు సీట్ల కేటాయింపు పై సంస్థకు లేఖ రాస్తామని అన్నారు. దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలకు చేయూతనిస్తామని, ప్రైవేట్ సంస్థల ద్వారా దివ్యాంగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. సదరం మెడికల్ క్యాంపు కోసం ఆన్లైన్ స్లాట్ అందుబాటులో ఉందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పలు రంగాల్లో సేవలు అందించిన దివ్యాంగులకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం ద్వారా ప్రశంసా పత్రాలు అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ వేణుమాధవ్, డి ఆర్ డి ఓ శ్రీధర్, దివ్యాంగుల జిల్లా స్థాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడులు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ డివిజన్ పరిధిలోని కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల లోని ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్లలో నమోదు అయిన 41 కేసులలో సీజ్ చేయబడిన గంజాయి, హష్ ఆయిల్ ను, డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎదులగట్టేపల్లి లో దహనం చేసినట్లు అధికారులు తెలిపారు.. 4 జిల్లాలలోని 41 కేసులలో సీజ్ అయిన 70.642 కిలోల గంజాయి, 800 మిల్లి లీటర్ల హష్ ఆయిల్ ను దహనం చేయడం జరిగిందన్నారు. దహనం చేయబడిన గంజాయి, హష్ ఆయిల్ విలువ 21.66 లక్షల వరకు ఉంటుందన్నారు.. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వరప్రసాద్, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు శ్రీనివాస రావు (కరీంనగర్), మహిపాల్ రెడ్డి(పెద్దపల్లి), పంచాక్షరి(రాజన్న సిరిసిల్ల), సత్యనారాయణ(జగిత్యాల), అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్



నాగేశ్వర్ రావు, కరీంనగర్ డివిజన్ పరిధిలోని స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్ త్యాగంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం

**మానకొండూరు మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్**

**దీక్ష దివస్ దీక్షకు తరలి వెళ్లిన గులాబి నేతలు**

**మానకొండూర్, ప్రభాతవార్త :** కెసిఆర్ త్యాగంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మానకొండూర్ మాజీ జెడ్పిటిసి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల పార్టీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో బైక్ ర్యాలీగా అలుగునూర్ లో చేపట్టే దీక్ష దివస్ కార్యక్రమానికి శుక్రవారం తరలివెళ్లినారు. ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ పదేళ్లపాటు పనిచేస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దారని వారు ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. కెసిఆర్ తెలంగాణ కోసం 2009, నవంబర్ 29న అలుగునూర్ చౌరస్తాలో దీక్ష దివస్ దీక్ష చేపట్టారని ఆయన త్యాగంతోనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి, ఉమ్మడి రాష్ట్రంలోని ఆంధ్ర పాలకుల నుండి ప్రజలకు విముక్తిని కలిగించిన గొప్ప నేత కెసిఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే కాంగ్రెస్ నేతలు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. మండలంలో నుండి దీక్ష దివస్ దీక్షకు సుమారుగా 1500 మంది బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు ర్యాలీగా



తరలి వెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊటూర్ సొసైటీ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, శాతరాజు యాదగిరి, ఏసు గండుల సుదర్శన్, సిరిశెట్టి రాజేందర్, బాలెంకి మల్లేశం, పురం అనిల్, ఎడ్ల సతీష్ కుమార్, పిండి సందీప్, మాతంగి పుల్లయ్య, రామంచ గోపాల్ రెడ్డి, రుద్రవరం సాయికుమార్, పాదం భాస్కర్, మునిగాళ్ల ప్రవీణ్, రుద్రవరం ప్రభాకర్, గోపీశ్వర్ రెడ్డి, రుద్రారం శ్రీనివాస్, మండల నాయకులు తరలి వెళ్ళినారు.

## కేర్ టేకర్ పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

**విద్యాధికారి వి పావని**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బాలికల వసతి గృహంలో అవుట్ సోర్సింగ్ విధానంలో కేర్ టేకర్ గా పనిచేయుటకు మండలంలోని మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి వి పావని శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల మహిళ అభ్యర్థులు స్థానిక మండలానికి చెందిన వారై ఉండాలని, డిగ్రీ, బీఈడీ లేదా డిఈడీ ఉత్తీర్ణత సాధించినవారు అర్హులని చెప్పారు. అలాగే 25 నుంచి 45 సంవత్సరంలో లోపు వయసు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 5 సంవత్సరాల మినహాయింపు ఉంటుందన్నారు. అర్హత గల అభ్యర్థులు ఆధార్ కార్డు జిరాక్స్, బయోడేటా ఫామ్, 7 తరగతి నుంచి 10 తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు అలాగే పదవ తరగతి, డిగ్రీ, బి.ఈడి లేదా డీఈడి మెమోల జిరాక్స్ సెట్ ను డిసెంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు మండల వనరుల కేంద్రం(ఎం ఆర్ సి) లో సమర్పించాలని కోరారు. ఇందుకుగాను నెలకు వేతనం రూ. 12,500/ చెల్లించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తిగల నిరుద్యోగ మహిళ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని విద్యాధికారి కోరుతున్నారు.

**కరీంనగర్ వార్త**

## రైతు వేదికల్లో సీఎం సభ ప్రత్యక్ష ప్రసారం

**రైతులందరూ తరలిరావాలి కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** 30 వ (శనివారం) రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. రైతు పండుగ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా నుండి రైతులను ఉద్దేశించి శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రసంగిస్తారని, ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని 15 రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసార కార్యక్రమము నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని రైతులందరూ తమ గ్రామాలకి సమీపంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహిస్తున్న రైతు వేదికలకు పెద్ద ఎత్తున తరలివచ్చి, సీఎం ప్రసంగాన్ని వీక్షించాలని జిల్లా కలెక్టర్ కోరారు. చొప్పదండి, రామడుగు, గంగాధర, కొత్తపల్లి, గన్నేరువరం, తిమ్మాపూర్, చిగురు మామిడి, మానకొండూరు, హుజురాబాద్ రైతు వేదికల తో పాటు కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి, శంకరపట్నం మండలంలోని కేశవపట్నం, వి సైదాపూర్ మండలంలోని సైదాపూర్, జమ్మికుంట మండలంలోని తనుగుల, వీణవంక మండలంలోని చల్లూర్, ఇల్లందకుంట మండలంలోని మల్యాల రైతు వేదికల్లో ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రైతులందరూ పాల్గొని ఈ ప్రత్యక్ష ప్రసారం వీక్షించి రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రక్తహీనత లేకుండా చర్యలు తీసుకోవాలి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు లోని కిసాన్ నగర్ సెక్టార్ లోని దుర్గమ్మగడ్డ 1 అంగన్వాడీ కేంద్రం లో శుక్రవారం సభ నిర్వహించారు.. ఐసిడిఎస్ సూపర్ వైజర్ కళావతి మాట్లాడుతూ ప్రతీ శుక్రవారం అంగన్వాడీ కేంద్రాల్లో సభ నిర్వహించడం జరిగుతుందన్నారు.. ఈలాంటి కార్యక్రమంలో అందరు తల్లులు తప్పకుండా హాజరు కావాలని కోరారు. అనంతరం సూపర్ వైజర్ కళావతి మాట్లాడుతూ గర్భవతిగా ఉన్నప్పుడు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు.. రక్తహీనత రాకుండా చూసుకోవాలనీ రక్తహీనత వల్ల కలిగే నష్టాలు గురించి వివరించారు. పిల్లల ఆరోగ్యంపై దాని ప్రభావం ఎలా ఉంటుందన్నారు.. అలాగే ప్రతీ గర్భవతి నార్మల్ డెలివరీ అయ్యేందుకు సిద్దంగా ఉండాలి బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు పాలు మాత్రమే త్రాగించాలన్నారు.

## పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**సభ స్థలిని పరిశీలిస్తున్న అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి**

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించే పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలనీ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.. శుక్రవారం ఎస్ ఆర్ ఆర్ మైదానం సభ స్థలిలో భూమి పూజ చేసి ఏర్పాట్లను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ఎల్‌పిసి ఉద్యోగులు, డాక్టర్లు లు వివిధ రంగాల ప్రముఖులు, భారీ ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు..ఆయన వెంట రవీందర్ రెడ్డి, ఎర్రం శెట్టి మునిందర్ ,మహిపాల్ రెడ్డి,యూత్ లీడర్ కోమటిరెడ్డి అశోక్ రెడ్డి, నవీన్ రెడ్డి ఉన్నారు.



# విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగం పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి

## -- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హుజురాబాద్, ప్రభాత వార్త:

విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగం పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, సీనియర్ హాకీ క్రీడాకారులు కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్రస్థాయి అండర్ 14 సంవత్సరాల బాలబాలికలకు హాకీ పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలకు ఉమ్మడి పది జిల్లాల బాలబాలికల 20 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.... క్రీడలతో విద్యార్థులకు, యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. భవిష్యత్తులో పోలీస్ ఉద్యోగాలను సాధించుకోవడం సులవుతుందన్నారు. క్రీడాకారులు ఆయా రంగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి మరిన్ని పథకాలను సాధించాలని, రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో హుజురాబాద్ పేరు ప్రఖ్యాతలు నిలబెట్టాలని ఆకాంక్షించారు. క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందడంతో పాటు మానసిక ప్రశాంతత కలిగి యువత క్రీడాకారులు ఎప్పుడు చురుగ్గా ఉంటారని పేర్కొన్నారు. ఉదయం నుండి పాఠశాల మైదానంలో బాలబాలికలకు వేరువేరు కోర్టులో క్రీడలు నిర్వహించారు. రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి వచ్చిన



క్రీడాకారులకు బాలికల పాఠశాల, ఉన్నత పాఠశాలలో వసతి ఏర్పాటు చేశారు. క్రీడాకారులకు, కోచ్ లకు భోజన సౌకర్యం కల్పించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్పర్సన్ కొలిపాక నిర్మల, ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ హాకీ క్లబ్ జిల్లా కార్యదర్శి బండ శ్రీనివాస్, హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ఎంఈవో బి. శ్రీనివాస్, జెన్ కో వైస్ చైర్మన్ సబ్బని వెంకట్, సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు, నాగార్జున సీడ్స్ అధినేత పుల్లూరి ప్రభాకర్ రావు, ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, ఎస్జిఎఫ్ కార్యదర్శి సొల్లు సారయ్య, క్రీడల కన్వీనర్ ఏముల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టమైన వాటి పట్ల ఆసక్తి పెంచుకోవాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

విద్యార్థులు చదువుకునే సమయంలో చదువుతో పాటు తమకు ఇష్టమైన వాటి పట్ల ఆసక్తి పెంచుకోవాలని, అన్ని రంగాల్లో రాణించాలని హుజురాబాద్ మండల విద్యాశాఖ అధికారి భూపతి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పెయింటింగ్, డ్రాయింగ్ లలో తెలుగు భాషా పండితులు కూర్మాచలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు డ్రాయింగ్ టేబుల్ ప్యాడ్, డ్రాయింగ్ బుక్స్, పెన్సిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో గాని డ్రాయింగ్, డాన్స్ లాంటి వాటి పట్ల ఆకస్తిని పెంచుకోవాలని అన్నారు. ఇతర రంగాలలో నైపుణ్యత పెరగడం వల్ల మంచి పేరు వస్తుందని అన్నారు. విద్యార్థులను




ప్రోత్సహించిన వెంకటేశ్వర్లును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్కాకుల రాం ప్రసాద్, మచ్చ పవన్ కుమార్, పొద్దుటూరి కిషన్ రెడ్డి, గోదా పుష్పలత, కాసర్ల అనిల్, నేరెళ్ల ప్రశాంత్, బడబాగ్ని ఉమాదేవి పాల్గొన్నారు.

# వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌ను సన్మానించిన జిల్లా మేదరి సంఘం నాయకులు..

జమ్మికుంట, ప్రభాతవార్త:

కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని వేములవాడ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌గా నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం కనికరపు రాకేష్‌ను నియామకం చేయడం పట్ల కరీంనగర్ జిల్లా మేదరి సంఘం జిల్లా అధ్యక్షుడు మదిరే రవీందర్, సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం వేములవాడలో మార్కెట్ ఉపాధ్యక్షుడిగా నియామకమైన కనికరపు రాకేష్‌ను ఆయన నివాసంలో కలిసి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మేదరి కులాన్ని గతంలోని పాలకులు గుర్తించలేదని, గత ప్రభుత్వాలు సంచార జాతులుగా గుర్తించబడ్డ మేదరి కులాన్ని పట్టించుకోకపోవడం రాజకీయంగా ఎదగడానికి అవకాశం కల్పించకపోవడం చాలా బాధకరమని రవీందర్ ఆవేదన వ్యక్తం చేసారు. మేదరి కుల ముద్దు బిడ్డ రాకేష్‌ను కాం గ్రెస్ ప్రభుత్వం వేములావాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమించడం సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. రాష్ట్ర



ప్రభుత్వానికి, స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు జిల్లా మేదరి సంఘం పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర మేదరి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అలిపిరెడ్డి లచ్చయ్య మాట్లాడుతూ వెనుకబడిపోయిన మేదరి సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడంతో పాటు మేదరులను అన్ని రంగాలలో ఆదుకోవాలని, వేములావాడ పట్టణంలో మేదరి కులానికి సంబంధించిన ట్రస్ట్ ఏర్పాటుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహాయ సహకారాలు అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పటికి రుణపడి ఉంటామని లచ్చయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏకుల రాజనర్సు, కరీంనగర్ అధ్యక్షుడు ఏకుల రమేష్, నాయకులు సిలువేరి సత్యనారయణ, మదిరె గంగాధర్, పర్ల రాజు, మొలుగూరి కుమారస్వామి, సూరివీడ బాలయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# దీక్ష దివాస్‌కు తరలివెళ్లిన హుజురాబాద్ గులాబి తమ్ముళ్లు

హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేస్తూ, తెలంగాణ ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన కేటిఆర్ నేతృత్వంలో అల్గునూర్ వద్ద జరిగిన దీక్ష దివాస్ కార్యక్రమానికి శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల నుండి గులాబి తము ్మళ్లు పెద్ద ఎత్తున హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. గులాబి జెండాలతో వాహనాలు, ర్యాలీలు పురవీదుల గుండా నినాదాలు చేస్తూ, తరలిపోయారు. నృత్యాలతో కలకలలాడిన ఈ కార్యక్రమంలో కేటిఆర్ హుజురాబాద్ గులాబి దండును గుర్తించి, హుజురాబాద్ పేరు ప్రస్తవించినప్పుడు హుజురాబాద్ నాయకులు, కార్యకర్తల్లో కేరింతలు కొట్టిన సందడి పెట్టింది. కౌశిక్‌రెడ్డి నాయకత్వంలో హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మరింత ముందుకు పోతుందని, హుజురాబాద్ యువతలో జోష్ మరింత పెంచినట్లయింది. ఈ దీక్ష దీవాస్ కార్యక్రమంలో జమ్మికుంట నుండి మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, టంగుటూరి రాజ్‌కుమార్, పోల్నేని సత్యనారయణ రావు, సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, హుజురాబాద్ నుండి బండ శ్రీనివాస్, గందె రాధిక శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, కమలాపూర్ నుండి తక్కల్లపల్లి సత్యనారయణ రావు, ఇల్లందకుంట మండలం నుండి కనుమల్ల విజయ, పోడేటి రామస్వామి వీణవంక మండలం నుండి ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డిలతో పాటు వందలాది మంది



# హుజూరాబాద్ వార్త



# వైభవంగా లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కోర్కల్, నర్సింహులుపల్లి గ్రామంలోని గుట్ట పై లక్ష్మి నర్సింహ స్వామి కళ్యాణం ఆలయ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటి పట్టు వస్త్రాలు సమర్పించగా వేద పండితుడు వేణుగోపాలచారి వేద మంత్రోచ్ఛరణలతో డప్పు వాయిద్యాల నడుమ వందలాది మంది భక్తుల నడుమ కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ఉపాధ్యక్షుడు సంగ సమ్మయ్య, మాజీ సర్పంచ్ దేవేందర్ రెడ్డి, కమిటి సభ్యులు శ్రీధర్ రెడ్డి, కొండల్ రెడ్డి, మర్రి శ్రీధర్ తో పాటు గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో శుభ్రత పాటించాలి

## -- మండల విద్యాధికారి

వీణవంక, ప్రభాత వార్త:



వంట కార్మికులు మధ్యాహ్న భోజనంలో పరిశుభ్రత పాటించాలని మండల విద్యాధికారి ఎస్. శోభరాణి అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, కెజిబిజి, మోడల్ స్కూల్ లో పనిచేసే వంట కార్మికులకు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఒక్కరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాధికారిని మాట్లాడుతూ... మధ్యాహ్న భోజన నిర్వహణలో పరిశుభ్రతలు పాటిస్తూ మెనూ ప్రకారం రుచికరమైన భోజనం వార్చి వడ్డించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీణవంక, చల్లూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, సంపత్ కుమారచారి, కెజిబిజి ప్రత్యేక అధికారి సునీత తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం జమ్మికుంట మండల అధ్యక్షునికి ఘన సన్మానం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ గౌడ సంఘం జమ్మికుంట మండల అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన పంజాల అజయ్ గౌడ్ ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశిని కోటి, బొంగోని వీరన్న, సుంకరి రమేష్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అజయ్ గౌడ్ గీత కార్మికుల సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పరంగా గీతా కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలను అందించడంలో తగు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం దీక్షిత్, ఇంగిలే రామారావు, సలీం, ముద్దమల్ల రవి, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తా చాటిన స్పందన మోడల్ స్కూల్ విద్యార్థులు

- కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్
- రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



హైదరాబాద్ వారు నిర్వహించిన ఐఐటి గ్రాండ్ టెస్ట్ 1లో యైటింక్లయిన్‌కాలనీ స్పందన మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని, విద్యార్థులు మంచి మార్కులు సాధించి సత్తా చాటారు. టెస్ట్‌లో 9వ తరగతికి చెందిన నిజాముద్దీన్, వైష్ణవి, 8వ తరగతికి చెందిన మనస్విని, శివసాత్విక్, 7వ తరగతికి చెందిన యశ్వంత్, విష్ణుతేజ, 6వ తరగతికి చెందిన అశ్విన్ ప్రీతం, మోనం, శ్రీవిష్ణి, శ్రీ లాస్య మంచి మార్కులతో మొదటి, రెండవ ర్యాంక్‌లను సాధించారు. ఐఐటి గ్రాండ్ టెస్ట్ 1లో మంచి మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుక్రవారం పాఠశాల ఆవరణలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, ఈ దశలో మనం ఎంచుకునే మార్గమే మన భవిష్యత్‌ను నిర్దేశిస్తుందని, కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ కిషన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ రావు, ఇన్‌చార్జి కె.వనిత, రిజ్వానా, మాధవి, కల్పన, వనిత, సుకన్య, పిఈటి హరిత తదితరులున్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఓసిపి 5 వద్ద ఐఎన్‌టియుసి ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఓసిపి 5లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ కె.సదానందం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ముఖ్యంగా నూతన యంత్రాలు కొనుగోలు చేసి ఉత్పత్తి చేపట్టాలని డిమాండ్ చేశారు. ఓవర్ మెన్లకు ఛార్జ్ అలవెన్స్‌లను వెంటనే తిరిగి పునరుద్ధరించాలని, డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ పనులను కంపెనీ ఉద్యోగులతో చేయించాలని, నూతనంగా నిర్మించిన వాషింగ్ ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకు రావాలని, కార్మికులపై యాజమాన్యం వేధింపు చర్యలను మానుకోవాలని, బేస్ వర్క్‌షాప్‌లో పెల్లర్లు, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం ప్రాజెక్ట్ మెనేజర్‌కు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గద్దం కృష్ణ, గండ్ర దామోదర్ రావు, బత్తుల పోచయ్య, దేవులపల్లి రాజేందర్, విజయ్ మోహన్, పోతరవేన సమ్మయ్య, మండ రమేష్, పుట్ట రమేష్, కోర శ్రీనివాస్, కందికట్ల



సమ్మయ్య, గద్దం వెంకటేశ్వర్లు, రామ్ చందర్, ఎం.సుధాకర్ రెడ్డి, గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్, తాటికొండ అంజయ్య, కూషనపల్లి శంకర్ తదితరులున్నారు.

# రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేసిఆర్‌దే

-రానున్న రోజుల్లో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తాం
-దీక్షా దివాస్ లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెద్దపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ దే నని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. పెద్దపల్లిలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్షా దివాస్ కార్యక్రమానికి హాజరై బిఆర్ఎస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేశారని, చెక్ డ్యామ్ , కుంటలు, చెరువులు, ప్రాజెక్టులు పూర్తి చేశామని, రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని అన్నారు. తెలంగాణ సమయంలో ఉద్యమాన్ని ఎలా కొనసాగించామో అంతకు రెట్టింపుగా రానున్న రోజుల్లో ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని అన్నారు. దీక్ష దివాస్ తోనే చావు రేవు అని తెగించి కెసిఆర్ చావు వరకు వెళ్లి తెలంగాణ ను తెగించి కొట్లాడి తీసుకొచ్చారని అన్నారు. అంతకుముందు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రామగుండం, పెద్దపల్లి , మంథని మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధుకర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని, కెసిఆర్ పెట్టిన పథకాలు అవే బాగున్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నాయకులు చర్చించుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని తిప్పి కొట్టాలని కార్యకర్తలకు సూచిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, రానున్న రోజులు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ దే హవా నడుస్తుం దని, రాష్ట్రంలో తిరిగి బిఆర్ఎస్ అధికారం చేపడు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘువీర్ సింగ్, గంట రాములు, దాసరి ఉష, మూల విజయ రెడ్డి, బాబు ఐలయ్య, మురళీధర్ రావు ,ఉప్పు రాజ్ కుమార్, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త.




సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, అజ్ఞాత దళ కమాండ్ పూనెం రమేష్ అరెస్ట్‌ను ఖండిస్తూ, వెంటనే ఆయనను కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని ఫైలాన్ చౌరస్తా వద్ద రహదారిపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ పూనెం రమేష్‌ను ఇల్లందు మండలం మర్రిగూడెం పంచాయతీ ఎల్లాపురంలో ఆరోగ్యం బాగా లేక ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని, ఎటువంటి హానీ తలపెట్టకుండా ఏమైనా కేసులు ఉంటే వెంటనే కోర్టులో హాజరు పరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎ.వెంకన్న, ఇ.నరేష్, బి.అశోక్, కొల్లూరి మల్లేష్, మేరుగు చంద్రయ్య, ఎం.దుర్గయ్య, పైడిపల్లి రమేష్, సమ్మెట తిరుపతి, ఎం.కొమురయ్య, ఐ.సాంబయ్య, సదయ్య, ఎ.చంద్రయ్య, జనార్ధన , మాడ స్వామి, ఆటో సాయి, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులున్నారు.

## ఓసిపి 1లో ఐఐసిఎల్ అధికారుల సందర్శన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి 1ను శుక్రవారం ఐఐసిఎల్ అధికారులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఈడి అండ్ ఎస్‌హెచ్ బి.అనిల్ కుమార్, సిజిఎం కమల్ శీల్, సంజీవ్ తివారి సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఓసిపి 1 పిఓ రాజశేఖర్ సాదరంగా ఆహ్వానించి, సత్కరించారు. ముందుగా వారు వ్యూపాయింట్ నుంచి ప్లాంట్‌ను సందర్శించి, బ్లాస్టింగ్ చేయు విధానం, బ్లాస్టింగ్‌ను వీక్షించారు. అదేవిధంగా వాతావరణ సమతుల్యతపై తీసుకుంటున్న చర్యలను పిఓ రాజశేఖర్‌ను అడిగి తెలుసు కున్నారు. అనంతరం రెమిడి యేషన్ ప్లాన్ స్థితిగతుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



ఓసిపి 1లో ప్లాంటేషన్ బాగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓసిపి 1 మేనేజర్ ఉదయ్ హరిజన్, పిఈ ఉదయ్ భాస్కర్, సంక్షేమాధికారి సాయికృష్ణ, ఇతర అధికారులున్నారు.

# పెద్దపల్లి వార్త

## చలో మహబూబ్ నగర్ కు తరలిరావాలి

-సింగిల్ విండో చైర్మన్ చింతపండు సంపత్

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:




ఈనెల 30న మహబూబ్ నగర్ లో జరగనున్న రైతు పండుగకు పెద్ద ఎత్తున రైతులు తరలిరావాలని మండలం లోని అప్పన్నపేట సింగిల్ విండో ఛైర్మన్ చింతపండు సంపత్ పిలుపునిచ్చారు. అప్పన్నపేట కార్యాలయం వద్ద శుక్రవారం రైతు సంబరాలు నిర్వహించారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, సన్నవడ్లకు క్వింటాలుకు 500 బోనస్ చెల్లించడం ద్వారా రైతులకు వ్యవసాయం పండుగలా మారిందని అన్నారు. పెద్దపల్లి నుండి రైతు పండుగకు తరలి వచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో కార్యదర్శి గడ్డి తిరుపతి, రైతులు దేవయ్య, రవీందర్, రాజు, శ్రీనివాస్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

-గాయత్రి కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:



విద్యార్థులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని గాయత్రి డిగ్రీ పీజీ కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ అన్నారు . పట్టణంలోని గాయత్రి డిగ్రీ ,పీజీ కళాశాలలో బీకాం ఫైనల్ ఇయర్ చదువుతున్న అంజలి, పూజిత, రోహిత్ ఇండియ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ పెద్దపల్లి ఆధ్వర్యంలో 45 రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి సర్టిఫికెట్లు అందజేశారు . ఇండియ పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు పెద్దపల్లి సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, కళాశాల కరెస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు వృత్తి నైపుణ్యాలు పెంచుకొని అన్నీ రంగాలలో రాణించాలని , సైబర్ క్రైమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈరోజుల్లో మొబైల్ ఫోన్లో జరిగే అన్ని మోసాల గురించి అనేక యాప్ లో బెట్టింగ్ వల్ల జరిగే నష్టాల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పెద్దపల్లి సిహెచ్ వెంకటేష్, శ్రీధర్, సంతోష్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ , లెక్చరర్స్ పాల్గొన్నారు.

## రైతుల పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతుల పండుగ కార్యక్రమాన్ని పెద్దపల్లి మండలంలోని రాఘవా పూర్ రైతు వేదిక వద్ద 30 న శనివారం సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహిస్తున్నట్లు, అన్ని గ్రామాల రైతులు సన్న రకం వడ్లకి బోనస్ తీసుకున్న రైతులు అందరూ రాఘవాపూర్ రైతువేదిక కు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మండల వ్యవసాయ అధికారి అలివేణి ,వ్యవసాయ విస్తీర్ణాధికారులు కోరారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు పెద్దపల్లి మండలంలో 2వేల ఐదు మంది సన్న రకాలు పండించిన రైతులకు 7 కోట్ల 93 లక్షల 79 వేల రెండు వందల రూపాయల బోనస్ రైతుల ఖాతాల ద్వారా చెల్లించబడినవని అన్నారు.

# సహకార సంఘాన్ని దత్తత తీసుకున్న క్రిబ్ కో ఎరువుల కంపెనీ

..పేదలకు కుట్టు మిషన్లు పంపండి

..సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోనిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ను క్రిపుకో ఎరువుల కంపెనీ దత్తత తీసుకొని పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతుందని చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి తెలిపారు ఇందులో భాగంగాచొప్పదండి లో క్రిబ్ కో ఎరువుల కంపెనీ వారు మూడు కుట్టుమిషన్లు ఉచితంగా పంపిణీ చేశారు .సొసైటీ అధ్యక్షులు వెలమ మల్లారెడ్డి క్రిబ్ కో జిల్లా మేనేజర్ ప్రేమ్ తేజ నాయుడు ముగ్గురు నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా సంగంఅధ్యక్షులు వెలమ మల్లారెడ్డి మాట్లాడుతూ క్రిబ్ కో కంపెనీ వారు మన సహకార సంఘాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని దీనిలో భాగంగానే ఈరోజు నిరుపేదలైన ముగ్గురు మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపి చేశారని తెలిపారు ఈ సందర్భంగావారికి కృతజ్ఞతలు తెలిపారు. క్రిబ్ కో కంపెనీ కేవలం ఎరువులు అమ్మడమే కాకుండా సామాజిక కార్యక్రమాలు కూడా చేస్తుందని తెలిపారు.మన సొసైటీ ఇదివరకే 25 వేల రూపాయల విలువగల వాటర్ కూలర్ ,50 వేల రూపాయల విలువగల



కుర్చీలు, ఇంతకుముందు పశువులకు హెల్త్ క్యాంపులు రైతులకు కూడా హెల్త్ క్యాంపులో నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారని తెలిపారు.రైతులు కూడా క్రిబ్ కో ఎరువుల వాడాలని వాటిద్వారా కంపెనీకి వచ్చిన లాభాలు ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు ఉపయోగిస్తారని దీనివల్ల మన డబ్బు తిరిగి మనకే చెందుతుందని తెలిపారు. ఈ కార్ర్యమంలో ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి పాల్గొన్నారు

## రైతులు కొయ్య కాలు కాల్చడం వల్ల నష్టం వాటిల్లుతుంది

..మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ

**చొప్పదండి ప్రభాతవార్త** రైతులు తాము పండించిన వరి పొలంలో వరి కోసిన తర్వాత కొయ్యకాలను కాలుస్తున్నారని అలా చేయడం వలన రైతుకు నష్టం వాటిల్లుతుందని మండల వ్యవసాయ అధికారి వి వంశీకృష్ణ వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి తాళ్లపల్లి సాయి ప్రసన్న అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలోని రైతు వేదికలో రైతులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు కొయ్య కాలను కాల్చడం వలన భూమిలో ఉన్న సూక్ష్మజీవులు చనిపోతాయని దాని వలన రైతు పంట ఎదుగుదల ఉండదని సూచించారు ఆ కోయకాలను రైతులు దున్నుతే అది మురిగి పోయి మంచి మంచి పంట చేతికి అందు



తుందని అన్నారు కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం కూడా దెబ్బతింటుందని రైతులకు సూచించారు వాతావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత మన అందరి పైన ఉందన్నారు ప్రతి రైతు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు సాగు చేస్తే దిగుబడి పొందే అవకాశం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

## పోషకాహార లోపం లేకుండా పిల్లలను పెంచాలి



**చొప్పదండి ప్రభాతవార్త** పిల్లలను పోషకాహార లోపం లేకుండా పెంచాలని గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు చొప్పదండి సూపర్వైజర్ రమాదేవి చొప్పదండి ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ సమత సిహెచ్ఓ వెంకటస్వామి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని అంగన్వాడి సెంటర్ 9 లో నిర్వ హించిన శుక్రవారం సభలో వారు మాట్లాడారు ప్రభుత్వ ఆసుపత్రిలో సహజ ప్రసవాలు చేస్తున్నామని చెప్పారు రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు కౌన్సిలర్ పెరుమండ్ల మానస గంగయ్యగౌడ్ అంగన్వాడి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేసి మాట్లాడారు అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని ఇందులో అందించే పౌష్టికాహారంతో పిల్లల ఎదుగుదల ఉంటుందని సూచించారు మూడు సంవత్సరాల లోపు పిల్లలను తప్పకుండా అంగన్వాడి సెంటర్ కు పంపించాలని కోరారు ఈ కార్యక్రమంలోఅంగన్వాడి టీచర్ పిట్టలకోమలా , దండేమల్లీశ్వరి ఏఎన్ఎం విజయ మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ మధుసూదన్ ఆయా అంజమ్మ లావణ్య ఉమా ఆశ కార్యకర్తలు తల్లులు హాజరయ్యారు

## నేడు జరిగే రైతు పండుగ వేడుకల్లో రైతులు పాల్గొనాలి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలోని రైతు వేదికలో శనివారం నిర్వహిస్తున్న రైతు పండుగ వేడుకలకు మండలంలోని అన్ని గ్రామాల రైతులు పాల్గొనాలని మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ లో జరుగుతున్న రైతు పండుగ వేడుకలకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, సిఎం రేవంత్ రెడ్డి సందేశం ఉత్సవాల ప్రత్యక్ష ప్రసారం మధ్యాహ్నం 2 గంటల నుండి మండలంలోని తనుగుల గ్రామంలో గల రైతు వేదికలో మండల రైతుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, జమ్మికుంట మండల రైతులందరిని ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నామని రైతులు హాజరుకావాలని వారు కోరారు.

## 62వ జాతీయ స్కేటింగ్ పోటీల్లో రాష్ట్ర బృందానికి మేనేజర్ గా రాజేష్ కుమార్

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలానికి చెందిన ప్రగతి యువజన సంక్షేమ సంఘం సభ్యుడు పెరుమాండ్ల రాజేష్ కుమార్ ను రాష్ట్ర స్కేటింగ్ బృందానికి మేనేజర్ గా హైదరాబాద్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ నియమించింది. డిసెంబర్ 5 నుండి 15 వరకు మైసూర్ లో ఆర్ఎస్ఎఫ్ఐ నిర్వహించే 62వ జాతీయ స్కేటింగ్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర బృందానికి పెరుమాండ్ల రాజేష్ కుమార్ అధ్యక్షత వహిస్తున్నాడని రోలర్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ వెలువడించింది. రాజేష్ కుమార్ నియామకం పట్ల ప్రగతి యువజన సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు పబ్బు సతీష్, అధ్యక్షుడు బాలసాని కుమారస్వామి, ప్రగతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పబ్బు అశోక్, ప్రగతి యువజన సంక్షేమ సంఘం గౌరవ, మాజీ అధ్యక్షులు బాలసాని దేవేందర్ గౌడ్, మండ రాజేష్ కుమార్, ఈటల రమేష్, జక్కు కృష్ణమూర్తి, పచ్చిమట్ల కుమారస్వామి, కునూరి శ్రీనివాస్, తాళ్ళ నవీన్, పబ్బు లక్ష్మణ్, మెడిపల్లి రాజు, ఓదెలు, రాజు, కుమార్, ముఖేష్, ఓంకేశ్, యూత్ సభ్యులు, కమలాపూర్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పత్తి గరిష్ట ధర రూ. 7000

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో శుక్రవారం 20 వాహనాల్లో 127 క్వింటాళ్ల విడి పత్తిని రైతులు విక్రయానికి తీసుకురాగా క్వింటాళ్ పత్తి గరిష్ట ధర రూ. 7000, మోడల్ ధర రూ. 6900, కనిష్ట ధర రూ. 6600 ధరలు చెల్లించి ఖరీదు వ్యాపారులు కొనుగోలు చేశారు. 13 మంది రైతులు 18 క్వింటాళ్ళ పత్తిని బస్తాల్లో తీసుకురాగా గరిష్ట ధర రూ. 6700, మోడల్ ధర రూ. 6600, కనిష్ట ధర రూ. 6300 పలికింది. రైతులు పత్తిని ఎండబెట్టి నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకువచ్చి ప్రభుత్వ మద్ధతు ధరలు పొందాలని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం రైతులకు సూచించారు. 30న శనివారం రోజున మార్కెట్ యార్డ్ కు సెలవు. డిసెంబర్ 1న ఆదివారం రోజున మార్కెట్ కు సాధారణ సెలవు. డిసెంబర్ 2న సోమవారం మార్కెట్ పున: ప్రారంభం అవుతుందని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం తెలిపారు.



# చొప్పదండి వార్త

## అంగన్వాడి లో శుక్రవారం సభ

రామడుగు ప్రభాతవార్త



మండల పరిధిలోని వెదిర గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభను నిర్వహించారు మండల తహసిల్దార్ వెంకటలక్ష్మి ఎంపీడీవో రాజేశ్వరి ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధారాణి శశికళ పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరళ తదితరులు పాల్గొని పిల్లల తల్లిదండ్రులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరు దీనిని వినియోగించుకోవాలని సూచించారు ఈ సందర్భంగా అంగన్వాడికి వచ్చే పిల్లలకు ఏకరూప దుస్తులనుపంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు అంగన్వాడీ ఉపాధ్యాయులు ఆర్ భాగ్యారాణి పద్మ సునీత శ్వేత గౌతమి విజయ తదితరులు పాల్గొన్నారు

## అన్నదాన ట్రస్ట్ కు విరాళం అందజేత

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండిలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటు కు చొప్పదండి పట్టణానికి చెందిన గుర్రం విజయలక్ష్మి చంద్రారెడ్డి కుటుంబ సభ్యులు 54,116రూపాయలు ఆలయ కమిటీ అధ్యక్షులు బొడిగె వెంకటేష్ గౌడ్ ,కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్ట్ ఏర్పాటుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బొడిగె వెంకన్న, ఎన్నం మునిందర్, దండె సత్యానందం, పోరండ్ల భాస్కర్, కత్తి రమేష్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, పిట్టల మల్లేశం మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్వాములు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సిద్ది లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణం

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలం మానాల గ్రామంలో వెలిసిన శ్రీ సిద్ధి లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం శుక్రవారం అంగరంగవైభవంగా జరిగింది. శ్రీ సిద్ధి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవాల్లో భాగంగా ఉదయం నుంచే ఆలయ పరిసరాలు కోళాహలంగా మారాయి. ఉదయం స్వామి వారి ఎదుర్కోలు, పల్లకిలో స్వామి వారి ఉరేగింపుగా నిర్వహించారు. అనంతకం శ్రీ సిద్ధి లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం ముత్యాల తలంబ్రాలచే కన్నులపండుగగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, తెలంగాణ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. వారికి ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు బాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. భక్తులు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారి కళ్యాణోత్సవంను కనులారా తిలకించారు. వచ్చిన భక్తులు స్వామివారికి క ట్నకానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర యూనియన్ కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కోవెల వద్ద జాతరకు వచ్చే భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ అల్లూరి. మానస, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు నాయకులు సామ మోహన్ రెడ్డి, తర్రె మనోహర్, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, తూం జలపతి, జక్కు వంశీ, లక్కకుల రమేష్ తో పాటు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ముత్తారంలో 209 మంది రైతు ఖాతాల్లో బోనస్ డబ్బుల జమా

ముత్తారం, నవంబర్ 29, ప్రభాతవార్త:




ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సన్న వడ్లను విక్రయించిన ముత్తారం మండలంలోని 209 మంది రైతులకు ఖాతాల్లో బోనస్ డబ్బులు ప్రభుత్వం జమా చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి అనూష తెలిపారు. శుక్రవారం మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు కాంటాలు వేసి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు సన్న వడ్లను విక్రయించిన 209 మంది రైతులకు గాను 61,52,400 రూపాయల బోనస్‌ను రైతుల ఖాతాల్లో జమా అయిందని వివరించారు. కొనుగోలు కూడా శరవేగంగా జరుగుతున్నాయని, సన్న వడ్లు పండించిన రైతులకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వం బోనస్ చెల్లిస్తుందని తెలిపారు.

## 010 పద్దులో వేతనాలు చెల్లించాలి

ముత్తారం, నవంబర్ 29, ప్రభాతవార్త:




ముత్తారం మండలం దరియాపూర్ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు శుక్రవారం భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు పాత పద్ధతి అయిన 010 పద్దులో వేతనాలను చెల్లించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ప్రభుత్వం ఇన్ని రోజులుగా నిరసన తెలుపుతున్న పట్టించుకోకపోవడం సరైంది కాదని, ఇప్పటికైనా స్పందించి 010 పద్దులో వేతనాలను చెల్లించాలని ప్రభుత్వానికి ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఎ.శ్రీనివాస్, కృష్ణవేణి, శ్రీనివాస్, శాంతి, చైతన్య, అశోక్, సునీత, రాజగోపాల్, నిర్మల ఉన్నారు.

## క్షయ వ్యాధి నివారణ పై అవగాహన సదస్సు

చందుర్తి నవంబర్ 29 ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగా పూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో క్షయ వ్యాధి నిర్మూలనపై శుక్రవారం వైద్య సిబ్బంది అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు, క్షయ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, నిర్మూలనపై వైద్య సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దీక్ష దివాస్ కార్యక్రమానికి తరలిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు. సెస్ డైరెక్టర్, మాజీ ఎంపీపీ

రుద్రంగి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల దీక్ష దివాస్ కార్యక్రమానికి శుక్రవారం రుద్రంగి మండలం నుండి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు దేగావత్ తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కోసం కేసీఆర్ ఆ రోజు ప్రాణత్యాగానికి కూడా వెనుకాడలేదన్నారు. ఆయన గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, మాజీ ఎంపీసీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, నాయకులు గంగం మహేష్, మాడిశెట్టి ఆనందం, సుందర్ నాయక్, తలారి నర్సయ్య, మోహన్, గజన్లాల్ చెప్యాల గణేష్, దుబ్బ రవి, అల్లూరి గంగారెడ్డి, దయ్యాల నారాయణ, సింగారపు గంగారెడ్డి, సంగారపు గంగాధర్, నరేష్, వెంకటేష్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి మండలంలో 12 కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు

చందుర్తి నవంబర్ 29 ప్రభాతవార్త:



చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శుక్రవారం 12 కుటుంబ నియంత్రణ ఆపరేషన్ లు నిర్వహించినట్లు చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సంపత్ తెలిపారు, ఈనెల 29వ తేదీ నుండి డిసెంబర్ 4 వరకు ఆరు రోజులపాటు వేములవాడ ఏరియా ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ సస్ర శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, వేములవాడ ఆసుపత్రిలో శుక్రవారం 65 ఆపరేషన్ లు జరగగా ఇందులో చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి12 వెసక్టమి ఆపరేషన్లు నిర్వహించినట్లు డాక్టర్ తెలిపారు, చందుర్తి మండల ప్రజలు కుటుంబ నియంత్రణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ అవసరం ఉన్నవారు స్థానిక ఏఎన్ఎం, ఆశ కార్యకర్తను సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఆపరేషన్ చేసుకున్న వారికి 500 పారితోషికం అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి సంపత్ కోరారు.

## వెన్నెల మ్యారేజ్ బ్యూరో ప్రారంభం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామ చౌరస్తా వద్ద వెన్నెల మ్యారేజ్ బ్యూరో ను జిల్లా అధ్యక్షులు జనగం లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ... అన్ని కులాల వారికి మొదటి, రెండవ పెళ్ళి సంబంధాలు చూడబడునని, పెళ్ళి సంబంధాలు కావాల్సిన వారు 9948211730 గల నెంబర్ కు సంప్రదించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల లక్ష్మణ్, కనకరాజు, కొండం శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, రఫీ, రాజయ్యా, శ్రీనివాస్, బాపు రెడ్డి, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఉచిత వేసెక్టమీ ఆపరేషన్లు

- శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఉచిత వేసెక్టమీ ఆపరేషన్లు శుక్రవారం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంత్ రావు, డిసిహెచ్ డాక్టర్ పెంచలయ్య ఆధ్వర్యంలో పురుషులకు ఉచితంగా కుటుంబ నియంత్రణ కోత కుట్టు లేని (ఎన్ఎస్‌వి) ఆపరేషన్ శిబిరాన్ని వేములవాడ ప్రాంతీయ ఆరోగ్య కేంద్రంలో చేపట్టారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై పురుషుల కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరంను ప్రారంభించారు. ఈ శిబిరంలో డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ వసంత రావు, డాక్టర్ రవీందర్, డాక్టర్ రమేష్, ఎన్ఎస్‌వి సర్జన్‌లతో 65 మందికి పురుషులకు కుటుంబ నియంత్ర ఆపరేషన్లు చేశారు. ఈ కార్యక్రమంలో పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ అంజలి, క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ నయిమా, డాక్టర్లు దివ్యశ్రీ, సంపత్, శరణ్య, ఇతర పిహెచ్ మెడికల్ ఆఫీసర్స్,ఎఓ శ్రీనివాస్, డెమో రాజ్‌కుమార్, బాలయ్య, యాదగిరి, అనుమాజీపేట, బోయినపల్లి, చందుర్తి, విలాసాగర్ సూపర్ వైజర్లు, ఆశాలు, ఎఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాకేష్ కు సన్మానం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటి ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పట్టణానికి చెందిన కనికరపు రాకేష్ ను వారి నివాసంలో శుక్రవారం కరీంనగర్ జిల్లా మేదరి సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు మదిర రవీందర్ మాట్లాడుతూ.... గత కొన్ని సంవత్సరాలుగా మేదరి కులాన్ని పాలకులు గుర్తించలేదని, గత ప్రభుత్వాలు సంచార జాతులుగా గుర్తించబడ్డ మేదరి కులాన్ని పట్టించుకోకపోవడం రాజకీయంగా ఎదగడానికి అవకాశం కల్పించకపోవడం చాలా బాధాకరమని, ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం మేదరి ముద్దుబిడ్డ రాకేష్ ను వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గా నియమించడం సంతోషకరమైన విషయమని, మేదరి కులాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలిపిరెడ్డి లచ్చయ్య మాట్లాడుతూ... వెనుకబడిపోయిన మేదరి కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడంతో పాటు మేధరులను అన్ని రంగాల్లో ఆదుకోవాలని, వేములవాడ పట్టణంలో మేదరి కులానికి సంబంధించిన ట్రస్ట్ ఏర్పాటుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహాయ సహకారాలు అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పటికి రుణపడి ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మదిర రవీందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏకుల రాజనర్సు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలిపిరెడ్డి లచ్చయ్య, కరీంనగర్ నగర అధ్యక్షులు ఏకుల రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సిలువేరి సత్యనారాయణ, కొత్తపల్లి మండల అధ్యక్షులు మదిరె గంగాధర్, జిల్లా కోశాధికారి పర్ల రాజు, జిల్లా ప్రచార కార్యదర్శి మొలుగూరి కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు సూరినీడ బాలయ్య, పట్టణ గౌరవ అధ్యక్షులు పిట్టల కనకయ్య, పట్టణ కోశాధికారి ఎనగందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## సింహ గర్జన బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించిన మాల సంఘం నాయకులు

**- హలో మాల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

మంథని రూరల్,ప్రభాతవార్త:



సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో శనివారం జరిగే 30 లక్షల పైగా వున్న మాల, మాల అనుబంధ కులాల ఆధ్వర్యంలో నిర్వహించే మాలల సింహగర్జన భారీ బహిరంగ సభను మంథని నియోజకవర్గం లోని మాల,మాల అనుబంధ కులాలు విజయవంతం చేయాలనీ మాల మహానాడు సంఘం నాయకులు కొవ్వూరి రాజలింగు, బండారి సమ్మయ్య కోరారు.మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించి పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి మాల కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో ఉద్యోగులు,మహిళలు, వ్యాపార వేత్తలు, నాయకులు, న్యాయవాదులు, మేధావులు, జర్నలిస్టులు,కార్మికులు, కర్శకులు,యువకులు, విద్యార్థులు లక్షలాదిగా తరలివచ్చి సభను జన సంద్రంగా మార్చాలని పిలుపునిచ్చారు.మాలల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని పత్రిక ముఖంగా పిలునివ్వడం జరిగిందన్నారు.కాగా భారత రాజ్యాంగం పై జరుతున్న దాడులను తిప్పి కొడుతూ భారతరత్న డా.బి.ఆర్ అంబెడ్కర్ స్ఫూర్తిగా ప్రతి మాల బిడ్డ రాజ్యాంగం రక్షణకు కృషి చేయాలనీ కోరరు.ఈ సమావేశంలో మాల సింహ గర్జన మంథని మండల నాయకులు అప్పాల పోచమల్లయ్య,ఎడ్ల కిష్టయ్య,కొవ్వూరి వేణు ప్రసాద్,కట్ట సదానందం, ఆర్ల సదానందం,జంజర్ల సుదర్శన్ రావుల నాగేష్, ఆర్ల జ్ఞాని,ఆర్ల బాపు,తదితరులు పాల్గొన్నారు

## గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు

**-మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథనిరూరల్ ప్రభాతవార్త:



గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కేంద్రాల్లో కొనుగోళ్లు జరుపుతున్నామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పోతారం, ఖాన్ సాయిపేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతుల సౌకర్యార్థం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 17శాతం తేమ కలిగిన ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరలను పొందాలని సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దనే ఉద్దేశంతో ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో కేంద్రాలను సకాలంలో ప్రారంభించుకున్నామని అన్నారు. గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డి పాదయాత్రలో పాల్గొన్నప్పుడు రైతుల బాధలకు చలించి సన్న వడ్లకు బోనస్ ప్రకటించిన విధంగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల ఖాతాల్లో రూ.500బోనస్ జమ చేస్తుండటం పట్ల రైతుల్లో ఎనలేని సంతోషం వ్యక్తమవుతుందని అన్నారు. కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోళ్ల సక్రమంగా జరిగేందుకు సహకరిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, ఇతర అధికార యంత్రాంగం, రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు పెద్దిరాజు ప్రభాకర్, దాసరి లక్ష్మీమొండయ్య, ఉడుత మాధవిపర్వతాల్ యాదవ్, నాయకులు ఎడ్ల సత్యనారాయణ, జాగిరి సదానందం, దాసరి గట్టయ్య, కారెంగుల తిరుపతి, మంథని లింగయ్య, కుడుదుల కోటయ్య, మహదేవ్, దాసరి వెంకన్న, రైతులు, హమాలీలు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలపై ఫిర్యాదు

రామగిరి ప్రభాతవార్త:



సెంటినరీకాలనీ లోని వాణి సెకండరీ పాఠశాల పై బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ జిల్లా అదనపు కలెక్టర్ కు శుక్రవారం ఫిర్యాదు చేశారు.వాణి పాఠశాలలో సింగరేణి కార్మికుల పిల్లలు, ప్రభావిత గ్రామాల పిల్లలు, పేద పిల్లలు చదువుతున్నారని,ఎస్సి, ఎస్టి లకు ఉచిత విద్య మరియు బిసి, మైనారిటి, వెనుకబడిన తరగతుల వారికి తక్కువ ఫీజులు తీసుకోవాలనే ప్రభుత్వ నిబందన ఉన్నప్పటికీ వాణి విధ్యాసంస్థ, యాజమాన్యం తమ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని,కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ, ఉపాధ్యాయునీలకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని వారికి పిఎఫ్ కటింగ్ కూడా చేయడం లేదని,ఇట్టి విషయం పై పలుమార్లు డీఈవో పెద్దపెల్లి , ఏం ఈ ఓ రామగిరి లకు విజ్ఞప్తి చేసినా కూడా ఎటువంటి ఫలితం లేదన్నారు.విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డీఈవో ,ఎంఈఓ లపై చర్యలు తీసుకొని ప్రభుత్వ నిబందనలను ఉల్లంగిస్తున్న ప్రైవేటు పాఠశాల యొక్క అనుమతి పత్రాన్ని రద్దు చేయాలని కోరారు.

## జాతీయ వర్క్ షాప్ పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి ప్రభాతవార్త:



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 6,7 తేదీల్లో ఆర్డోబోటిక్స్ పై జాతీయస్థాయి వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. వర్క్ షాప్ పోస్టర్ను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ఆవిష్కరిం చారు. రెండు రోజులపాటు జరిగే వర్క్ షాప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న విద్యార్థులకు వారణాసి ఐఐటి వారితో సర్టిఫికెట్లు ఇవ్వడున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆర్డినో బోర్డు సహాయంతో ఏడు రకాల రోబోట్స్ ను తయారు చేయడం నేర్పించనున్నట్లు తెలిపారు. ఇట్టి వర్క్ షాప్ ను ఇంజనీరింగ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ సలహాదారు పి స్వప్న, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ బి లోకేష్, బి శ్రీనాథ్, వై లావణ్య, ఎం సంగీత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ కళాశాలలో వర్క్ షాప్

రామగిరి ప్రభాతవార్త:




స్తెంటినరీ కాలనీలోని మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన సిఎస్ఇ, సిఎస్ఎం బ్రాంచ్ లు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న మెషిన్ లర్నింగ్, బిగ్ డాటా జాతీయ స్థాయి వర్క్ షాప్ శుక్రవారం ప్రారంభమైంది. వర్క్ షాప్ ను కళాశాల ప్రిన్స్ పాల్ చెరుకు శ్రీధర్రెడ్డి ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పుస్తక పరిజ్ఞానానికి, పరిశ్రమ పరిజ్ఞానానికి చాలా వ్యత్యాం ఉంటుందని, ఇట్టి వ్యత్యాసాన్ని పూరించుకునేందుకు ఇలాంటి వర్క్ షాపులు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఎవరి ప్రమేయం లేకుండా కంప్యూటర్ ప్రోగ్రాం ద్వారా స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొవడం, సమస్యలకు సరైన సమాదానాలు ఇచ్చే సామార్థ్యాన్ని సంతరించుకోవడమే మిషన్ లర్నింగ్ అని ప్రిన్సాపల్ అన్నారు. ఇవన్నియు అనుభవం ద్వారానే సిద్దిస్తాయన్నారు. ప్రస్తుతం మిషన్ లర్నింగ్, బిగ్ డేటా ట్రెడింగ్ ఉన్నందున రెండు రోజుల పాటు జరిగే వర్క్ షాప్ ను విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్క్ షాప్ కు ఇతర కళాశాలలకు చెందిన 25 మంది విద్యార్థులు హజరైనారు. మొదటి రోజున పైథాన్, మెషిన్ లర్నింగ్ పరిచయం, బేసిక్స్ ను వివరించడం జరిగింది. రాబోయే కాలమంతా మిషన్ లర్నింగ్ అన్నారు. హైద్రాబాద్కు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్లు సాదిక్, జయసూర్య, అభి లెక్చరర్ లతోపాటు మిషన్ లర్నింగ్ టూల్స్ తో విద్యార్థులకు ప్రాక్టికల్స్ ద్వారా నేర్పించారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ కన్వీనర్ డాక్టర్ పి తరుపతి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు కె శ్రీనివాస్ రావు, ఎన్ వంశీ, అజ్మీరా నరహరి, జి శ్రీధర్, స్టూడెంట్ సమన్వయ కర్తలు సందీప్, సహస్ర, అంకిత, దేవిచరన్, 150 మంది విద్యార్థులు పాల్గోన్నారు.

## సరస్వతి శిశు మందిర్‌లో ఘనంగా గీత జయంతి ఉత్సవాలు

మంథని ప్రభాతవార్త:



మంథని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం శ్రీ భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రు రమ సురేష్ రెడ్డి పాల్గొని విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేముల లక్ష్మీ సమ్మయ్య ,శిశు మందిర్ అధ్యాపకులు నాంపల్లి సంధ్య, గుర్రాల శిరీష, జంగం రజిత,కమిటీ మెంబర్లు విశ్వహిందూ పరిషత్,సనాతన ధర్మ గీత ప్రచార సమితి నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సనాతన ధర్మ గీత ప్రచార సమితి ఆధ్వర్యంలో గీతా జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయ స్థాయిలో మరియు రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.గోదావరిఖని నిర్వాహకులు రాములు, సత్యనారాయణ, సమ్మయ్య యోగ మాస్టర్ మంథని నిర్వాహకులు కనుకుంట్ల స్వామి,గర్రెపల్లి వెంకన్న, కొత్త శ్రీనివాస్ గుప్తా,ఇల్లందుల కిషోర్,రామడుగు మారుతీ రావు,మేడగొని రాజమోళి గౌడ్,రావి కంటి రేణుక,గాదె లావణ్య,బెజ్జల హరికిరణ్,కెక్కెర్ల అనిల్,మరియు శిశు మందిర్,కృష్ణవేణి,కాకతీయ,ప్రభుత్వ గర్ల్స్,బాయ్స్ హై స్కూల్,గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మంథని లో నేషనల్ హైవే రోడ్డు పనులు ప్రారంభం

మంథని ప్రభాతవార్త:



మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీలోని పందుల పల్లి గ్రామంలో శుక్రవారం నేషనల్ గ్రీన్ హైవే రోడ్డు పనులు ప్రారంభమైయ్యాయి. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు భూ సేకరణ దాదాపుగా పూర్తి కావడంతో మంథని తాసిల్దార్ రాజయ్య తో కలిసి సంబంధిత కాంట్రాక్టర్ జెసిబి తో పనులు మొదలుపెట్టారు. ఈ నేషనల్ హైవే నాగపూర్ నుంచి కాగజ్ నగర్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా మీదుగా పెద్దపల్లి జిల్లాలోని మంథని మండలం గోదావరి నది మీదుగా గూడు రేవుల, పోతారం గ్రామం మీదుగా నాగారం, కన్నాల పుట్టపాక, రామగిరి మండలంలోని రామయ్యపల్లి, లగ్నాపూర్, ఆదివారం పేట, నవాబ్ పేట మీదుగా, ముత్తారం మండలంలని శుక్రవారం పేట, లక్కారం, మైదాంబండ, సర్వారం, పోతారం, కేశనపల్లి, ముత్తారం పోలీస్ స్టేషన్ వెనకాల నుంచి అడవి శ్రీరాంపూర్, ఓడేడు మానేరు వాగు పై మీదుగా భూపాల్ పల్లి జిల్లాకు రోడ్డు వేయనున్నారు. ఇప్పటికే మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు భూ నిర్వాసితులకు దాదాపు రూ. 20 లక్షల పైగా నష్టపరిహారం చెల్లించిన అధికారులు త్వరలోనే పూర్తిస్థాయిలో పనులు ప్రారంభించేందుకు సిద్ధం అవుతున్నారు. దీంతో రాబోయే రోజుల్లో మంథని ముత్తారం, రామగిరి మండలాలలో నేషనల్ హైవే రోడ్డు పనులు చక చక జరగనున్నాయి. ఈ రోడ్డు పూర్తి అయితే భూపాలపల్లి జిల్లా మీదుగా వరంగల్ హనుమకొండ, ఖమ్మం, విజయవాడకు, రవాణా సౌకర్యాలు మెరుగు కానున్నాయి. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ సూపర్ వైజర్ క్రిష్ణా రెడ్డి తోపాటు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది ముస్కుల సయేందర్ రెడ్డి, ఆర్ఐ అనిల్ రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి**

గొల్లపల్లి ప్రభాతవార్త :



సైబర్ నేరాలు, నేరగాళ్ల పట్ల బ్యాంకు ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండల కేంద్రంలోని పలు బ్యాంకులను ఎస్సై చిర్ర సతీష్ కుమార్ తో కలిసి సందర్శించారు అనంతరం బ్యాంకు ఖాతాదారులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల రోజుకొక రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఏటీఎం పిన్ నెంబర్ లేదా ఓటీపీ తదితర వివరాలు కోరితే ఇవ్వద్దని ఎవరైనా మీకు లాటరీ తగిలిందని కొంత డబ్బును సూచించిన బ్యాంకులో జమ చేయాలని ఫోన్ వచ్చిన వారికి ఎలాంటి డబ్బులు పంపించవద్దని ఒకవేళ మీరు మీ బ్యాంకు ఖాతా నుంచి డబ్బు కోల్పోతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు అలాగే సైబర్ నేరాలకు గురైనప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలన్నారు ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లిన వారు డబ్బులు పంపించేటప్పుడు నేరుగా బ్యాంకు ఖాతాకు పంపించేలా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అపరిచిత వ్యక్తులు కమిషన్ల ఆశచూపి తమ ఖాతాలకు డబ్బులు పంపిస్తారని అలాంటి వారి పట్ల జాగ్రత్త వహించాలన్నారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలి బ్యాంకు సిబ్బందికి సూచించారు బ్యాంకులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని రాత్రి సమయంలో బ్యాంకు భద్రతకు సెక్యూరిటీ గార్డ్ ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో గొల్లపల్లి, బుగ్గారం ఎస్సైలు చిర్ర సతీష్ కుమార్ ,శ్రీధర్ రెడ్డి, బ్యాంకు మేనేజర్లు సంతోష్ కుమార్, శ్రీకాంత్, అంజయ్య బ్యాంకు సిబ్బంది ఉన్నారు

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన గ్రామ స్తులు. ఇ టీవల గ్రామంలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించగా పది రోజుల పాటు వారంతా గ్రామంలో విశేష సేవలందించిన సంద ర్భంగా వారి శ్రమను గుర్తించిన గ్రామ ప్రజలు, యువకులు, వివిధ పార్టీల నాయకులు శాలువాలు కప్పి అభినందించారు వారి సేవలను కొనియాడారు. గ్రామస్తులు తమ శ్రమను గుర్తించి సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని పారిశుద్ధ్య కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు ఎలేటి లింగారెడ్డి, మాజీ సర్పంచ్ సురిగేనేని కమలాకర్ రావు, బీజేపీ సీనియర్ నేత నేరెళ్ల లక్ష్మీనారాయణ, ఒడ్నాల అనిల్, గాజెంగి శ్రీనివాస్, నేరెళ్ల దేవేందర్, పూదరి సత్తయ్య, మేడి తిరుపతి, రాం ప్రసాద్, సామల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మండలం, రాయపట్నం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మీ సేవ కేంద్రాన్ని శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారం భించారు. అలాగే అదే గ్రామానికి చెందిన రాందేని మహేష్ ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించగా ప్రభు త్వం నుండి ఎక్స్ గ్రేషియో కింద మంజూరైన రూ. 4.50 లక్షల విలువ గల చెక్కును మృతిని కుటుంబ సభ్యులకు ఆయన అందజే శారు. అంతకుముందు ధర్మపురి క్షేత్రంలోని అయ్యప్ప దేవాలయంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## జిల్లా స్థాయి గణిత పరీక్షకు గొల్లపల్లి విద్యార్థుల ఎంపిక

గొల్లపల్లి ,ప్రభాతవార్త :

జిల్లాస్థాయి గణిత ప్రతిభ పరీక్షకు ఎంపికైన గొల్లపల్లి మండల, విద్యార్థిని, విద్యార్థులు. తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కేంద్రంలోని బాయ్స్ హై స్కూల్ లో గొల్లపల్లి మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి జమునా దేవి హాజరయ్యారు. మండలానికి చెందిన ఎల్ వైష్ణవి, పీ కావ్య శ్రీ మల్లన్న పేట , డి ధనుంజయ్ చందోలి, జి మాలతి చిల్వాకోడూర్, సిహెచ్ సిద్దు గొల్లపల్లి బాయ్స్ జడ్.పి.హెచ్.ఎస్ స్కూళ్లకు చెందిన విద్యార్థిని విద్యార్థులు, కే అంకిత గొల్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని ఎంపికైనట్లు తెలంగాణ మ్యాత్స్ ఫోరం గొల్లపల్లి మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు మెల్ల రవీందర్ రచన తెలిపారు .



## మ్యాథమెటిక్స్ లో మోడల్ స్కూల్ విద్యార్థి ని ప్రతిభ

గొల్లపల్లి ,ప్రభాతవార్త :



జిల్లాస్థాయి మ్యాథమెటిక్స్ పోటీలకు ఎంపిక అయిన గొల్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని. మ్యాథమెటిక్స్ డే సందర్భంగా వచ్చే నెలలో తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో జరగబోయే రాష్ట్ర స్థాయి మ్యాథమెటిక్స్ పోటీలలో గొల్లపల్లి మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థిని కే హన్సిక మండల స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయింది ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుంకరి రవి, వైస్ ప్రిన్సిపల్ తిరుపతి లు అభినందించారు ఈ కార్యక్రమంలో మ్యాథమెటిక్స్ అధ్యాపకులు ప్రదీప ,నాగజ్యోతి ,అశోక్ ఇతరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు


## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

ఓదెల ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని మడక గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం మడక గ్రామానికి చెందిన మేక మాదయ్య ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూలతో ఇల్లు పాక్షికంగా దగ్ధమైంది అని ఎస్సై జి అశోక్ రెడ్డి తెలిపారు దగ్ధం అవుతున్న ఇల్లును కరెంటు మోటార్ల నీళ్ల సహాయంతో మంటలను ఆర్పినారు ఇల్లు దగ్ధమైన మేక మాదయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా రాములు యాదవ్

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:



గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడుగా మండలంలోని పెద్దకల్వలకు చెందిన సతేంద్ర రాములు యాదవ్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా వెల్పుల నాగరాజు యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా తాత రాజు యాదవ్ ల నియామకం చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ గొర్రెల కాపరులు ఆర్థికంగా ఎదగాలనే ప్రధాన ఉద్దేశంతో ఏర్పడిన సంఘమే గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పలమారు మల్లేష్ యాదవ్, గొడుగు రాజ కొమురయ్య, మామిండ్ల ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, దాడి చంద్రమోళి యాదవ్, మెండే అంజయ్య యాదవ్, తమ్మినవేని కొమురయ్య యాదవ్, బండ నిఖిల్ యాదవ్, అల్లి సురేష్ యాదవ్, అమ్ముల భూమయ్య యాదవ్, తాతరాజు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

**-పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట**

ప్రభాతవార్త ఎలిగేడు:



రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పెద్దపెల్లి పర్యటనకు వస్తున్నందున నాయకులు జన సమీకరణ చేసి విజయవంతం చేయాలని పెద్ద పెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు శుక్రవారం ఎలిగేడు మండలం శివ పల్లె గ్రామంలోని ఆయన స్వ గృహంలో ఎలిగేడు ఓదెల జూలపల్లి సుల్తానాబాద్ మండలాల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా రేవంత్ రెడ్డి పెద్దపల్లి పర్యటనకు వస్తున్నందున నాయకులు గ్రామాల్లో జన సమీకరణ చేసి సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడు మార్కెట్ కమిటీ చైర్మన్ లు ప్రకాష్ రావు సంజీవ్ మండల అధ్యక్షుడు సామరాజేశ్వర్ రెడ్డి లతోపాటు మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## రైతు పండుగ కార్యక్రమానికి రైతులు హాజరు కావాలి

ప్రభాతవార్త ఎలిగేడు:

మహబూబ్‌నగర్‌లో శనివారం నిర్వహించనున్న రైతు పండుగ కార్యక్ర మంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే ప్రత్యేక కార్యక్రమానికి ఎలిగేడు రైతు వేదికలో 130 నిమిషాలకు ప్రత్యేక ప్రసారానికి ఎలిగేడు మండల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు.

## రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

పెద్దపల్లి టౌన్ ప్రభాత వార్త:



పెద్దపల్లి పట్టణంలోని కంచర్ బావి నుండి ఎల్లమ్మ గుడి వరకు టి యు ఎఫ్ఐడీసీ నిధుల తో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ ఏఈ సతీష్, మున్సిపల్ కౌన్సిలర్లు నూగిల్ల మల్లన్న, భూతగడ్డ సంపత్, తూముల శుభాష్, నాయకులు మస్రత్ తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

ఓదెల ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు ఇందులో కేజీబీవీ , ఎం ఆర్సి, సిబ్బంది, సీఆర్పీలు మరియు పీటీఐ లు పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చినటువంటి రెగ్యులర్ చేస్తామన్న మాట నిలబెట్టుకోవాలని అందరూ భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల మండల అధ్యక్షులు ఆది తిరుపతి ఉపాధ్యక్షులు లెగిసెట్టి కుమార్ స్వామి కేజీబీవీ ఎస్ ఓ జ్యోతి, కేజీబీవీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది

## నేడు బతికపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

పెగడపల్లి, ప్రభాతవార్త:

నేడు మండలంలోని బతికపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం జరపనున్నట్లు తహసిల్దార్ రవీందర్ తెలిపారు. పౌర హక్కుల దినోత్సవం లో గ్రామంలోని యువజన సంఘ సభ్యులు, కుల సంఘాలు, గ్రామ ప్రజలు పాల్గొనాలన్నారు.

# పెద్దపల్లి ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్





**- రోగులకు మెరుగైన సేవలు అందించాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయుష్మాన్ భారత్ ఓపి రిజిస్ట్రేషన్, కంటి శస్త్ర చికిత్సల థియేటర్, ల్యాబ్, జనరల్ వార్డు, ఆపరేషన్ థియేటర్, డెంటిస్ట్ విభాగం, ఫిజియో థెరపి విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రి ఎంట్రెన్స్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఫిజియోథెరపీ కింద ప్రతీ రోజు 15 రోగులకు చికిత్స అందిస్తున్నామని, ఈ సంఖ్య రెట్టింపు చేసే దిశగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్థో పెడిక్, ఆపరేషన్లు జరిగిన రోగులకు అవసరమైన ఫిజియోథెరపీ మన వద్ద జరిగే విధంగా చూడాలని, ఫిజియోథెరపీ ఆర్థోపెడిక్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఆర్ఎంఓ రవీందర్, సంబంధిత అధికారులున్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**గ్రానైట్ క్వారీలను తనిఖీలు**

**చేయాలిప్రతి క్వారీ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్,ప్రభాతవార్త:** జిల్లాలో ఖనిజ అభివృద్ధి సంస్థ పరిధిలోకి వచ్చే కంకర, గ్రానైట్ తదితర క్వారీల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఈ మేరకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, నిబంధనలు అతిక్రమించకుండా చూడాలని ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నీటి పారుదలశాఖ, భూగర్భగనులశాఖ, రెవెన్యూ శాఖ, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గ్రానైట్ క్వారీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, ఏలాంటి అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కంకర గ్రానైట్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి క్వారీ ప్రవేశ ద్వారం, బయటకు వెళ్లే ద్వారంతో పాటు పరిసరాలు కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలన్నారు..వాటిని జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలన్నారు. 15 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. వాటి మానిటరింగ్ ను నిర్వాహకులకు కాకుండా అధికారులు చూసుకోవాలని సూచించారు. డిఫాల్ట్ అయిన 67 క్వారీల్లో పనులు జరగడానికి వీల్లేదన్నారు. ఆ క్వారీలకు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని ఆదేశించారు. వే బిల్లులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తే సీజ్ చేయాలన్నారు. దీనిపై అటవీ, రవాణా, పోలీస్, రెవెన్యూ, ఖనిజశాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు అన్ని రకాలుగా క్వారీలను తనిఖీ చేసి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.. సమావేశంలో ఆర్డీవో మహేశ్వర్,మైనింగ్ ఏడి రామాచారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మూడు నెలల్లో ప్లాస్టిక్ నిషేదాన్ని అమలు చేస్తాం

**మహిళలు, పిల్లల సంక్షేమానికి శుక్రవారం సభ రెండు గ్రామాల్లో**

**పంచాయతీ భవనాల ప్రారంభోత్సవం**

**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న శుక్రవారం సభ మహిళలు, పిల్లల సంక్షేమానికి ఎంతో దోహదపడుతోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిగురు మామిడి మండల కేంద్రంలో నూతన అంగన్ వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన శుక్రవారం సభ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ పిల్లలకు యూనిఫాం పంపిణీ చేశారు. బాల్య వివాహ ముక్త భారత్ పోస్టర్ ఆవిష్కరించారు. గర్భిణీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రతి మహిళా తన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అప్పుడే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. గర్భిణీ, బాలింతల ఆరోగ్యం పట్ల శుక్రవారం సభలో చక్కటి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారానికి ఈ సభ వేదికగా నిలుస్తోందని అన్నారు. ప్లాస్టిక్ నియంత్రించాలనే నినాదాన్ని కూడా శుక్రవారం సభ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ప్రతి గ్రామంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా ప్లాస్టిక్ వినియోగానికి చెక్ పెడతామని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గ్రామస్థాయిలో అధికారులందరి సమన్వయంతో గత ఆరు నెలలుగా ఈ శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభ ద్వారా గర్భిణీలు, బాలింతలు చిన్నారులు తీసుకోవాల్సిన ఆహారాన్ని సూచిస్తారని తెలిపారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువు ఉండేలా అంగన్వాడి, ఆరోగ్యశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు సమన్వయంతో తల్లులకు తగు సూచనలు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు సుమారు రూ.50 వేలు ఖర్చయే 60 రకాల పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనివల్ల ప్రమాదకరమైన వ్యాధులను ముందే గుర్తించి నివారించవచ్చని కలెక్టర్ అన్నారు. చిగురుమామిడి మండలం లో మంత్రి పర్యటన రోజంతా సాగింది. నవాబుపేట, ముదిమాణిక్యం గ్రామాల్లో నిర్మాణం పూర్తి అయిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాలను కూడా మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆర్డీవో మహేశ్వర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, తహశీల్దార్ రమేష్, ఎంపీడీఓ మధుసూదన్, ఐసీ డీ ఎ స్ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.







# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజారాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. కార్తీక మాసం చివరి శుక్రవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిటకిటలాడాయి. ధర్మగుండంలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి, మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం ముందు రావి చెట్టు వద్ద కార్తీక దీపాలను మహిళలు భక్తి శ్రద్ధలతో వెలిగించారు. స్వామివారి దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. దాదాపు 50వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

## కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన సిపి



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం, పేకాట వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై సాంబమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రగతిని కాపాడే బాధ్యత టీజీ ఎస్పీఎఫ్ చేతుల్లోనే ఉంది

**- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు**

**మంథని ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రగతిని కాపాడే బాధ్యత తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్స్ పైన ఉందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఆమెన్ పూర్ లో టి డి ఎస్ పి ఎఫ్ కానిస్టేబుల్స్ తొమ్మిది నెలల శిక్షణ పూర్తి చేసుకుని పాసింగ్ అవుట్ పారేడ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీజీ ఎస్పీఎఫ్ సిబ్బంది తెలంగాణకు ప్రగతిని గౌరవాన్ని కాపాడే విధంగా విధులు నిర్వర్తించాలని ఆయన అన్నారు. తెలంగాణ పోలీస్ అంటే దేశానికి ఆదర్శంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పోలీసు వందనాన్ని స్వీకరించారు అనంతరం టి జి ఎస్ పి ఎఫ్ లో 9 నెలలపాటు శిక్షణ పొందిన కానిస్టేబుల్ కు మెడల్స్ తో పాటు ప్రశంస పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పోలీసులతో అధికారులు పాల్గొన్నారు.



## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

2024-25 విద్యా సంవత్సరానికి స్పెషల్ అడ్మిషన్స్ డ్రైవ్ డిసెంబర్ 2 నుండి డిసెంబర్ 11 వరకు జరుగనున్నట్లు చల్వాజీ నాగేశ్వర్‌రావు ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ అనుమల్ల శ్యామ్ తెలిపారు.అడ్మిషన్ తీసుకోవాల్సిన విద్యార్థులు నిర్దేశించిన ఫీజుకు అనుగుణంగా అపరాధ రుసుముతో ఫీజును మీసేవా ద్వారా చెల్లించి సంబంధిత ధృవపత్రాలను మీరు కోరుకున్న ఏఐ సెంటర్లలో సకాలంలో సమర్పించగలరు.అని ఒక ప్రకటనలో తెలియజేశారు.వివరాలకు తపోవన్ హైస్కూల్ బైపాస్‌రోడ్డు జగిత్యాల నందు సంప్రదించగలరు.పోన్ నెంబర్ 9849266786.

## పొలాస ఐకెపి సెంటర్‌ను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాసలో శుక్రవారం రోజున జిల్లా వ్యవసాయ అధికారి రామచంద్రం వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి దాన్యాన్ని పరిశీలించడం జరిగింది.సన్నధాన్యం కొనుగోలు వివరాలను రైతులకు తెలిపారు.ప్రభుత్వం క్వింటాళ్లు సన్నధాన్యానికి 500 బోనస్ ఇస్తుందని రైతులు తొందరపడి తక్కువ ధరకు మధ్యవర్తులను నమ్మి అమ్మి మోసపోవద్దని తెలిపారు.ప్రభుత్వం రైతుల భరోసా కోసం ఇస్తున్న బోనస్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిరుపతి నాయక్,వ్యవసాయ విస్తరణ అధికారి రమ్య పాల్గొన్నారు.

## తాబేలు ఆకారంలో పులగంద

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని స్థానిక రైతు బజార్‌లో కూరగాయలు కొనుగోలు చేయడానికి వెళ్లిన పందిళ్లపల్లి స్వాతిపవన్ కూరగాయలు తీసుకోవడానికి స్థానిక రైతు బజార్‌కు వెళ్లి కూరగాయలు కొనుగోలు చేస్తుండగా పులగంద కొనుగోలు చేయగా దానిలో తాబేలు కుర్మా అవతారం కనిపించింది అని ఇది సాక్షాత్తు శివుడు,విష్ణు మూర్తి భగవాణుల వద్ద ఉండే తాబేలు ఈ కార్తీకమాసంలో నాకు లభించడం మా ఇంటిల్ల పాది అదృష్టంగా భావిస్తున్న అని ఆమె తెలిపారు.

## ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణ సాధించుకున్నాం

**పోరాటాల స్ఫూర్తి దాత మాజీ సిఎం కెసిఆర్**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఉద్యమాలు చేసి ప్రాణాలు పణంగా పెట్టి తెలంగాణ సాధించుకున్నామని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు.దీక్ష దీవస్ సందర్బంగా ప్రొ.జయశంక్ విగ్రహానికి పూలమాలలు వేసి జగిత్యాలజిల్లా బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఏర్పాటు చేసిన దీక్ష దివాస్ కార్యక్రమంలో మాట్లాడుతూ నవంబర్ 29,2009 తెలంగాణ చరిత్రను మలుపుతిప్పిన రోజని,కోట్లాది మంది ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు కెసిఆర్ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టేందుకు సిద్దమైన రోజుగా తెలంగాణ జైత్రయాత్ర లేదా కేసిఆర్ శవయాత్ర తెలంగాణ వచ్చుడో కేసిఆర్ సచ్చుడో అనే సంకల్పంతో దీక్ష ప్రారంభించామన్నారు.నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే దీక్ష దివస్‌లో పెద్దఎత్తున బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఎమ్మెల్సీ సలీం,మాజీ జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంత,మాజీ జెడ్పి వైస్‌చైర్మన్ హరిచరణ్‌రావు,మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోకబాపురెడ్డి,కరీంనగర్ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,మాజీ మంత్రి రాజేశంగౌడ్,జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను లైంగికంగా వేధించిన కేసులలో నిందితునికి 2 సంవత్సరాల జైలు శిక్ష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పెగడపల్లి పోలీస్‌స్టేషన్ పరిదిలోనికి చెందిన మైనర్ బాలికను నిందితుడు ఎదుల ప్రభాకర్ ప్రవీణ్ వయస్సు 26 సంవత్సరాలు అనే వ్యక్తి లైంగికంగా వేధించిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగింది.పోలీస్ అధికారులు ఆధారాలు సమర్పించగా పిపి కోర్టు డ్యూటీ అధికారులు సాక్ష్యాలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి నీలిమ నిందితుడికి 2 సంవత్సరాల జైలు శిక్ష రూ.2 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని పోలీసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ,న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.పై కేస్‌లో నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన పిపి రామకృష్ణరావు,ఎస్సైలు నవత రవికిరణ్,ఎస్ఎంఎస్ ఎస్సై రాజునాయక్,కోర్టు కానిస్టేబుల్ సాగర్,సిఎంఎస్ కానిస్టేబుల్స్ కిరణ్‌రాజులను జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా హిందూ చైతన్య అఖండ దీప మహాపాదయాత్ర

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో ఘనంగా హిందూ చైతన్య అఖండ దీప మహా పాదయాత్ర ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీసత్యానంద ఆశ్రమ స్వామీజి శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యుత్తమమైన సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని అన్నారు.శుక్రవారం బీర్‌పూర్ శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వెలిగించిన అఖండ జ్యోతితో మండలంలోని వివిధ గ్రామాలలో లక్ష్మినరసింహస్వామి ఉత్సవ మూర్తులతో హిందూ చైతన్య మహా పాదయాత్రను నిర్వహించారు.బీర్‌ఫూర్, నరసింహులపల్లి, తుంగూర్,కొల్వాయి,తాళ్లధర్మారం గ్రామాల గుండా ఈ యాత్ర కమ్మనూర్ చేరుకుంది.ఈ పాదయాత్ర వెంట మహిళలు,భక్తులు భజనలతో భక్తి పాటలతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పాదయాత్రకు ఆయా గ్రామాల ప్రజలు మంగళహారతులు ఇస్తూ,స్వామివారిపై పూలవర్షం కురిపిస్తూ భక్తిశ్రద్దలతో స్వాగతం పలికి స్వామివారి ఆశీర్వచనాలు తీసుకున్నారు.అనంతరం కమ్మునూర్‌లో గోదావరి మాతకు చీరే,సారే సమర్పించి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామీజీ, సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్‌జీ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించి ప్రతి ఒక్కరు సోదరులమే అనే భావవను పెంపొందించడం కోసం ఈ మహాపాదయాత్రను నిర్వహిస్తున్నామన్నారు.గత నెల రోజుల నుండి బీర్‌ఫూర్ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణోత్సవాలను గ్రామాలలోని దళిత బస్తీల్లో నిర్వహించడం జరిగిందన్నారు.కుల,వర్గ,బేధాలు మరిచి మనమంతా హిందువులం అనే భావనను చాటి చెప్పడం కోసం ఇలాంటి చైతన్య యాత్రలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.ఈ కార్యక్రమంలో సమరసతా వేదిక రాష్ట్ర సహా కార్యదర్శి పుల్లూరి రామారావు,కనికరం లచ్చున్న,సంపూర్ణ చారి,భూమారెడ్డి,బీర్‌ఫూర్ దేవాలయ ప్రధాన అర్చకులు వొద్దిపర్తి సంతోషాచార్య,వొద్దిపర్తి మధుకుమార్‌ఆచార్య,సంతోష్‌ఆచార్య,తదితరులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాలలో భోజన నాణ్యత వసతి పరిశీలన

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం ధరూర్ క్యాంపులో గల కస్తూర్బా పాఠశాలను మౌలిక వసతులు భోజనాల నాణ్యత లేకపోవడం విద్యార్థులు ఆరు బయట స్నానాలు కాలుకుర్చాలు తీర్చుకోవడం పాములు,బెడద ఎక్కువగా ఉండటం వంటి పిర్యాదులకు స్పందించి పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి భోజన వసతి నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం జరిగింది.అలాగే బియ్యం పప్పులు ఇతర వంట సామాగ్రిని వాటి ముద్రణ తేది త్రాగునీరు పరిశుభ్రత రికార్డుల నమోదు తదితర అంశాలను రూరల్ మండల ఐకెపి ఎపియం వి.గంగాదర్ పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది.కలెక్టర్ ఆదేశాల మేరకు హాస్టళ్లను సందర్శించి భోజన సదుపాయాలు నాణ్యత ప్రమాణాలు రికార్డులను పరిశీలించడం జరిగింది.వెంట పాఠశాల ఎస్ఓ కవిత,అకౌంటెంట్ వనిత తదితరులు ఉన్నారు.

## గణితంపై పట్టు సాధిస్తే ఉన్నతస్థాయికి చేరవచ్చు

బుగ్గారం,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో తెలంగాణ గణిత ఫోరం మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి గణితం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.విద్యార్థి దశలో గణితంపై పట్టు సాధిస్తే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చని మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు గణితం పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఇలాంటి టాలెంట్ టెస్ట్ దోహదపడతాయని అన్నారు.విజేతలుగా నిలిచిన జెడ్పిహెచ్ఎస్ బుగ్గారంకు చెందిన శివాని,మధుప్రియ,కీర్తన,నాగలక్ష్మి లను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి,జీవన్‌కుమార్,గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్,సతీష్‌కుమార్,సిఆర్‌పి పురుషోత్తం వివిధ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐఎంఏ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**-పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ ఐఎంఏ హాల్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్.అనంతరం రక్తదాతలకు ప్రశంసపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,ఐఎంఏ అధ్యక్షులు డా.హేమంత్,కార్యదర్శి డా.ఆకుతోట శ్రీనివాస్‌రెడ్డి, డా.సుధీర్, డా.నాగరాజు,జిఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ ఖాద్రి,డాక్టర్ ప్రవీణ్,వైద్యులు రక్తదాతలు,తదితరులు పాల్గొన్నారు.ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## 2 నుంచి టాస్క్ సెంటర్‌లో టెక్నికల్ ట్రైనింగ్ బ్యాచ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్రంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు డిసెంబర్ 2 నుంచి ప్రారంమభమవుతాయని, ఆసక్తి గల యువతీ యువకులు టాస్క్ రీజనల్ సెంటర్‌ల క్లాసులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్ ద్వారా 10 రోజులు స్టాఫ్ స్కిల్స్, ప్రోగ్రామింగ్ స్కిల్స్‌పై శిక్షణ పూర్తయిన తరువాత ఉద్యోగ అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని టాస్క్ ప్రతినిధులు తెలిపారు. మరిన్ని వివరాలకు తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్ పెద్దపల్లి వారిని 9182117078, 9395113738 నెంబర్‌ల ద్వారా సంప్రదించాలని సూచించారు.

## వీడియో కాన్ఫరెన్స్ లో రైతులు పాల్గొనాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమిస్తాపూర్ రైతు పండుగ మహాసభ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో రైతులతో కలిసి వ్యవసాయానికి సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తారని, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ తెలిపారు.

## భీమ్ రాజ్ పల్లి లో ఉచిత కంటి వైద్య శిబిరం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపెల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, భీమ్ రాజు పల్లి బొమ్మన కుమార్ ( బీబీకే) సౌజన్యంతో, రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేష్ సహకారంతో శుక్రవారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. భీమ్ రాజు పల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి వివిధ గ్రామాల నుంచి నేత్ర సంబంధిత వ్యాధులతో బాధపడే రోగులు శిబిరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా 70 మందిని పరీక్షించగా 30 మందిని కంటి ఆపరేషన్ కోసం గుర్తించారు. వీరిని లయన్స్ క్లబ్,రేకుర్తి కంటి ఆసుపత్రి బస్సులో తరలించారు. కంటి చికిత్సలకు వచ్చిన వారికి అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన కుమార్ అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముసుకు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొమ్మెన కుమార్,కార్యదర్శి సాయిని నరహరి, కోశాధికారి శాతల సత్యనారాయణ, లయన్స్ మహంకాళి శేఖర్, తాడూరి సత్యనారాయణ, రెడ్డి, సింగారపు దొంగయ్య, లచ్చయ్య,సత్తయ్య,నరేందర్, కిరణ్, గంగాధర్,రూపేష్, గణేష్,అంకం భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా స్థాయి ఉమెన్స్ కబడ్డీ పోటీలు

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా స్థాయి ఉమెన్స్ కబడ్డీ పోటీలు 1న ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు ధర్మయ్య తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు వర్జినల్ ఆధార్ కార్డుతో హాజరుకావాలని అన్నారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల 7 నుండి 10 వరకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగే కబడ్డీ పోటీలలో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శంకర్, సలహాదారు కృష్ణయ్య, వైస్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, సెక్రటరీ కరుణాకర్, జాయింట్ సెక్రటరీ షఫీ, సీనియర్ క్రీడాకారుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చందుర్తి రైతు వేదికలో రైతు పండగ సంబరాలు

చందుర్తి నవంబర్ 29 ప్రభాతవార్త:

నేడు శనివారం రైతు పండుగ వేడుకల్లో భాగంగా చందుర్తి రైతు వేదికలో రైతు పండుగ సంబరాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి వ్యవసాయ అధికారి దుర్గారాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా నుండి రైతులను ఉద్దేశించి శనివారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రసంగిస్తారని ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని, ఈ రైతు పండుగ కార్యక్రమానికి చందుర్తి మండలంనుండి పెద్ద ఎత్తున రైతు సోదరులు చందుర్తి రైతువేదికకు తరలి వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించాలని పిలుపునిచ్చారు,

## రైతు పండుగ కు ఆహ్వానం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

నేడు రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని బోయినిపల్లి మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. రైతు పండుగ వేడుల్లో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా నుండి రైతులను ఉద్దేశించి శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని పేర్కొన్నారు. మండలంలోని రైతు సోదరులంతా పెద్ద సంఖ్యలో కోదురుపాక రైతు వేదికకు తరలివచ్చి సిఎం ప్రసంగాన్ని వీక్షించాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పేద ప్రజల అభ్యున్నతి ప్రభుత్వ లక్ష్యం

**-ప్రభుత్వ ఆసుపత్రులు సద్వినియోగం చేసుకోవాలి**

**-రైతాంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి**

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం పొందాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో జగిత్యాల నియోజకవర్గ సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,జగిత్యాల నియోజకవర్గ మాజీ ఎంపిపిలు వైస్ ఎంపిపిలు జెడ్పిటిసిలు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పిసిసి సభ్యులు పట్టణ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కౌన్సిలర్స్ మాజీ కౌన్సిలర్స్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.2 కోట్ల 10 లక్షల 15 వేల రూపాయలు 278 సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం.పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీతో గుర్తింపు బడిన వైద్యం పది లక్షల రూపాయలు దాకా ఉచితంగా సేవలు పొందవచ్చు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మనకు లక్ష ఖర్చు అయితే 25 శాతం మాత్రమే సహాయం లభిస్తుంది.ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిగా ఉచిత వైద్యం లభిస్తుంది.ప్రభుత్వ ఆసుపత్రిలో లేని వైద్యం ఆరోగ్యశ్రీలో ఉచితంగా వైద్యం లభిస్తుంది ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీని వినియోగించుకోవాలి.గ్రామీణ ప్రాంత రైతాంగం ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడతాం. ప్రభుత్వ రైతులను ఆదుకోవడం ప్రధాన లక్ష్యంగా భావిస్తుంది.రైతులకు బోనస్ 500,సన్న బియ్యం పంపిణీ,2 లక్షల రుణమాఫీ చేశామని అన్నారు.బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా రుణమాఫీ చేయలేదని అన్నారు.మోడీ మాటలు తప్పా రైతాంగానికి రుణమాఫీ చేద్దామన్న మనసు రాదని అన్నారు.ఆదాని,అంబానీ పెద్దపెద్ద వ్యాపారస్తుల రుణాలు మాఫీ చేస్తారు కానీ రైతాంగానికి రుణమాఫీ చేయరని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం,500 రూపాయలకే సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుందని అన్నారు.గల్ఫ్‌లో మరణించిన వారి కుటుంబాలకు గల్ఫ్ బోర్డు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షలు సహాయం అందిస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి సంక్షేమ పథకాలు అందజేయడం జరిగింది.

## సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషి చేస్తున్నారని యూనియన్ ఆర్జీ 2 వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 1 సిహెచ్‌పిలో ఐఎన్‌టియుసి ఫిట్ కమిటీ కార్యదర్శి కిషన్ నాయక్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కార్మికుల సమస్యలు సొంతింటి కల నెరవేరేలా, పెరిక్స్ మీద ఇన్‌కంట్యాక్స్ రద్దు చేయాలని, రెండుసంవత్సరాల సర్వీస్ మెడికల్ బోర్డు నిబంధనలను తీసివేయాలని, పెండింగ్‌లో ఉన్న విజిలెన్స్ కేసులను పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాలను ఇప్పించేలా చూడాలని కోరారని తెలిపారు. ఐఎన్‌టియుసి ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు గడ్డం తిరుపతి, నారెడ్ల శ్రీనివాస రావు, జక్కుల దామోదర్, ఆకుల మల్లయ్య, రామకృష్ణ, లక్ష్మీపతి, విద్యా సాగర్, కొండపల్లి కిషన్, చంద్రమౌళి, ప్రసాద్ రావు, రమేష్, బాష్ మియా, తిరుపతి రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, చక్రాల మల్లయ్య, లచ్చున్న, పొన్నం శ్రీను తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ Iలో క్వార్టర్ కౌన్సెలింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో వివిధ కేటగిరిల్లో పని చేస్తున్న ఎన్‌సిడబ్ల్యూఎ క్యాటగిరి 1 నుంచి 6 వరకు గల ఉద్యోగులకు స్థానిక ఆర్‌సిఓఎ క్లబ్‌లో క్వార్టర్ అలాట్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ క్వార్టర్ కౌన్సెలింగ్‌లో మొత్తం 352 క్వార్టర్లకు గాను 70 మంది దరఖాస్తు చేసుకోగా, అర్హత, క్యాటగిరి, పదవీని బట్టి క్వార్టర్లను కేటాయించారు. క్వార్టర్ కౌన్సెలింగ్ పూర్తి పారదర్శకంగా నిర్వహించామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం గోపాల్‌సింగ్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ , హనుమంత రావు, సంక్షేమాధికారులు ఇక్బాల్ షరీఫ్, రవీందర్, ఫిరోజ్ ఖాన్, క్వార్టర్ సెక్షన్ సిబ్బంది శ్రీనివాస్, అన్వేష్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు సమస్యలను విన్నవించిన బెంద్రం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు డివిజన్ ఇన్‌ఛార్జి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బెంద్రం రాజిరెడ్డి శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. డివిజన్‌లో నెలకొన్న ప్రధాన సమస్యలను విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే 39వ డివిజన్‌లో నెలకొన్న అన్ని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని, అభివృద్ధికి తన సాయశక్తుల పని చేస్తానని అన్నారు. బెంద్రం రాజిరెడ్డి వెంట 100 మంది కాంగ్రెస్ నాయకులున్నారు.

## జాతీయ రహదారి భూములలో ట్రెంచ్ కటింగ్ పనులు ప్రారంభం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

వరంగల్-మంచిర్యాల జాతీయ రహదారి ఎన్‌హెచ్ 163జి నిర్మాణానికి సేకరించి భూములలో జాతీయ రహదారుల అథారిటీ ట్రెంచ్ కటింగ్ పనులు ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల-వరంగల్-ఖమ్మం జిల్లాలను కలిపే 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే సేకరించిన భూమిలో జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించామని, మంథని మండలం కన్నాల, కందులపల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ పనులను జాతీయ రహదారుల అథారిటీ నేడు ప్రారంభించిందనని, జాతీయ రహదారి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయ్యేలా జిల్లా యంత్రాంగం తరుపు నుంచి పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

## రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా కె.పురోషోత్తం

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా కె.పురోషోత్తం శుక్రవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో వెళ్లే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడవద్దని, అతివేగంగా నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారకులు కావద్దని, రోడ్డు ప్రమాద రహిత సమాజంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కోరారు.

## వైభవంగా మహాలింగార్చన

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం శుక్రవారం రోజున వైభవంగా మహాలింగార్చన నిర్వహించారు. కార్తీక మాసం చివరి శుక్రవారం కావడంతో ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం గావించారు. సాయంత్రం స్థానాచార్యులు అప్పల భీమాశంకర్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మండపంలో మహాలింగార్చన జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు మండలం లాల పల్లె గ్రామానికి చెందిన తీపి రెడ్డి లచ్చిరెడ్డి అనే రైతుకు చెందిన ట్రాక్టర్ను గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకొని పోయినట్లు జూలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు జాన్వీర్ ట్రాక్టర్ ఇంజన్ నెంబర్ టీఎస్ 22. 0907. డబ్బా నెంబర్ టీఎస్ 22 5531 తన ట్రాక్టర్ను వ్యవసాయ పొలం వద్ద ఉంచి వచ్చాడు శుక్రవారం ఉదయం పొలం దగ్గరికి వెళ్లి చూడగా ట్రాక్టర్ లేదు ఆందోళనతో చుట్టుపక్కల ఎక్కడ లేదని గుర్తించి జూలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు ఎప్పుడు ఇలాంటి సంఘటనలు జరగలేదని ట్రాక్టర్లను ఎత్తుకుపోయే దొంగలు ఉండడంతో మండల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పోలీసులు దర్యాప్తు చేసి తన ట్రాక్టర్ను ఎత్తుకెళ్లిన దొంగలను గుర్తించి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని రైతులు కోరుచున్నారు

## అర్బన్ ఫారెస్ట్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

అర్బన్ ఫారెస్ట్‌లో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా అటవి శాఖ కార్యాలయంలో అటవిశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.జగిత్యాల అర్బన్ ఫారెస్ట్ అంబారిపేట్‌లో నగర్‌వన్ కార్యక్రమంలో భాగంగా రెండు కోట్లతో అర్బన్ పారెస్ట్‌లో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఖర్చురాగా మిగిలిన నిధులతో ప్రజలకు అవసరమైన సదుపాయాలు, టాయిలెట్లు,డస్ట్‌బిన్‌లు,ప్లాస్టిక్ రహితంగా సూచించే బోర్డులు,పాదచారులకు అవసరమైన ట్రాక్,వాచ్‌టవర్ పెయింటింగ్ తదితర అంశాలపై చర్చించారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్‌వో రవిప్రసాద్,మున్సిపల్ చైర్మన్ జ్యోతి లక్ష్మణ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం,కమీషనర్ చిరంజీవి,ఎఫ్‌ఆర్‌వో పద్మరావు,డిఆర్డీవో శ్రీనివాస్,అటవిశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా గెజిటెడ్ అధికారుల నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను జగిత్యాల జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం.శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా నియామకం కాపాడిన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో అద్యక్షులు కందుకూరి రవిబాబు, అసోసియేట్ అధ్యక్షుడు అరిగెల అశోక్,కోశాధికారి గణేష్,ఉపాధ్యాక్షుడు విజేంధర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అత్తినేని శ్రీనివాస్,నాయకులు జలేంధర్‌రెడ్డి, సలీం,లావణ్య,రచన,ఉమేశ్వరి,విజయెందర్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ సమాచారం

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యక్ష ప్రసారం రైతులతో ముఖాముఖి కార్యక్రమం బీర్‌పూర్ రైతువేదిక నందు మద్యాహ్నం 2కు ఏర్పాటు చేయనైనది అని బీర్‌పూర్ మండల వ్యవసాయ అధికారాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సన్న వడ్ల బోనస్ రుణమాఫీ గురించి జరుగునని శనివారం మహబూబ్‌నగర్‌లో జరగబోయే రైతుల పండుగ కార్యక్రమంలో భాగంగా కావున రైతులు అందరూ బీర్‌పూర్ రైతు వేదికలో హాజరు కావాలని వ్యవసాయ అధికారులు,ఏవో రాజకుమార్,ఏఈవో సందీప్‌కుమార్,శిరీష కోరుతున్నట్లు తెలిపారు.

## డిఈవోను కలిసిన వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సభ్యులు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన కె.రాముని జిల్లా వ్యాయామ ఉపాద్యాయ సంఘం సభ్యులు శుక్రవారం డిఈ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాద్యాయ సంఘం అధ్యక్షుడు విశ్వప్రసాద్,కార్యదర్శి అశోక్,జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మిరాంనాయక్,పిడిలు, శ్రీనివాస్, కృష్ణప్రసాద్,అజయ్,భాస్కర్,తదితరులు కలిశారు.

## ఢీ షో విజేతను అభినందించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఢీ షోలో విజేతగా నిలిచిన రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన జనులిరీని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అభినందించారు. సినీ హిరోల అభిమాన సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో ఢీ షోలో విజేతగా నిలిచిన జనులిరీకి స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జనులిరీని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ శాలువా కప్పి, ట్రోఫిని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అభిమాన సంఘాల నాయకులు నెలకంటి రాము, జిల్లా చైర్మన్ గుండేటి రాజేష్, గట్ల రమేష్ తదితరులున్నారు.

## జర్నలిస్ట్ వడ్డెపల్లి దినేష్‌కు పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 27వ డివిజన్ పరిధి గాంధీ నగర్‌లో నివాసముండే వర్కింగ్ జర్నలిస్ట్ వడ్డెపల్లి దినేష్‌ను, ఆయన కుటుంబ సభ్యులను విహెచ్‌ఆర్ ఫౌండేష్ సభ్యులు శుక్రవారం పరామర్శించారు. వడ్డెపల్లి దినేష్ తల్లి రాజ్యలక్ష్మి పెద్ద కర్మ సందర్భంగా ముందుగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం 50కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.